
సాక్షి

మంగళవారం 2-1-2018

24|7 హైదరాబాద్

బిర్లా టెంపుల్ వద్ద సోమవారం బారులు తీరిన భక్తులు...



శుభమస్తు

నగరంలో నూతన సంవత్సరం తొలిరోజున... ఆలయాలకు జనం పోటెత్తారు. సంవత్సరమంతా తమకు శుభం కలగాలని దేవుడ్ని ప్రార్థించారు. బిర్లామందిర్, పెద్దమ్మ టెంపుల్, భాగ్యలక్ష్మి ఆలయం, కీసర, చిలుకూరు బాలాజీ తదితర ఆలయాలు సోమవారం తెల్లవారుజాము నుంచే కిక్కిరిసి పోయాయి. చాలా చోట్ల భారీ క్యూలు కనిపించాయి. ఆయా ఆలయ కమిటీలు కొత్త సంవత్సరం వేళ ఆలయాలను సుందరంగా అలంకరించాయి. – సాక్షి, సిటీబ్యూరో

- మరిన్ని చిత్రాలు 20లో

2018 ఆరంభం హ్యాపీ..హ్యాపీ

ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు



ఆదివారం అర్ధరాత్రి వేడుకల్లో జనం కేరింతలు (ఇన్‌సెట్‌లో) నెక్లెస్ రోడ్డులో పోలీస్‌కు చిన్నారి విషెస్



- ఫలించిన నగర పోలీసుల వ్యూహం
- ఎక్కడికక్కడ పకడ్బందీ చర్యలు
- ఎక్కడా చోటుచేసుకోని అవాంఛనీయ ఘటనలు
- 'జీరో యాక్సిడెంట్ నైట్'గా డిసెంబర్ 31
- 1683 డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసులు నమోదు

కొత్త సంవత్సరం ఆరంభం అదిరింది. కొత్త ఆశలు..కొంగొత్త ఆశయాలతో నగరవాసులు న్యూ ఇయర్‌కు ఘన స్వాగతం పలికారు. పోలీసుల పకడ్బందీ వ్యూహం...ఆంక్షల పర్వం కారణంగా '31 నైట్' ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా హ్యాపీగా గడిచిపోయింది. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం తెల్లవారుజాము వరకూ సెలబ్రేషన్స్ అంబరాన్నంటాయి. నగర పోలీసులతో పాటు అదనపు బలగాలూ రాత్రంతా విధుల్లోనే ఉన్నాయి. ఇక డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మాత్రం భారీగానే నమోదయ్యాయి. ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 1683 కేసులు నమోదు చేశారు.

– సాక్షి, సిటీబ్యూరో - వివరాలు 13లో

ఇక రోడ్లు తళ తళ

- పాత పద్ధతులకు స్వస్తి
- ప్యాచ్ వర్క్‌ల స్థానే మిల్లింగ్
- అవసరం మేరకు బీటీ, సీసీ రోడ్లు
- బస్సుమార్గాలు, ప్రధాన రహదారుల్లో.. 2400 కిలో మీటర్లకు ప్రణాళిక
- అంచనా వ్యయం రూ.720 కోట్లు
- తొలి విడతగా రూ. 375 కోట్లతో పనులు
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- మే నెలలోగా పనులు పూర్తి

సిటీలో పటిష్టంగా రహదారుల నిర్మాణం, మరమ్మతులు

నగరంలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు అత్యంత పటిష్టంగా చేపట్టాలని నిర్ణయించారు. ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా రోడ్ల పరిస్థితి మారకపోవడం..పెద్ద ఎత్తున విమర్శలు వస్తుండడంతో ఇక పాత పద్ధతులకు స్వస్తి పలికి అధునాతన పద్ధతుల్లో రహదారులను నిర్మించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ప్రధాన మార్గాల్లో రూ.720 కోట్ల అంచనా వ్యయంతో 2400 కిలో మీటర్ల మేర పనులు చేపట్టాలని ప్రణాళిక రూపొందించారు. తొలివిడతగా రూ.375 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదించారు.



- వివరాలు 13లో

నుమాయిష్ షురూ...



నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సోమవారం సాయంత్రం ఆలిండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ (నుమాయిష్) ఘనంగా ప్రారంభమైంది. 45 రోజులపాటు కొనసాగనున్న ఈ ఎగ్జిబిషన్‌లో భారీగా స్టాళ్లు ఏర్పాటు చేశారు. ప్రారంభ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంలు కడియం, మహమూద్ అలీ, మంత్రి ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

- ప్రధాన వార్త మెయిన్‌లో, చిత్రాలు 3లో

ధర్మయుద్ధానికి సర్వజన సంకల్పం



చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ముదిమేడు బస వద్ద నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్ జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేద పండితులు



అడ్డగిద్దవారిపల్లె శివారులో వైఎస్ జగన్‌తో ప్రార్థనలు చేయిస్తున్న ముస్లిం మత గురువులు.



రేగంటివారిపల్లెలో వైఎస్ జగన్‌తో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పాస్టర్

బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య



నాంపల్లి: రుబాయి కవి డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య అన్నారు. సాహితీ సుధానిధి, రుబాయి కవి సామ్రాట్ డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య 80 వసంతాల మహోత్సవం వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. రసమయి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన వేదికపై నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్యకు కనకాభిషేక సన్మానోత్సవం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ సాహిత్య అకాడమీ నందిని సిధారెడ్డి, ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు లయన్ డాక్టర్ ఎ. విజయ్‌కుమార్, నిర్మాత, దర్శకులు నాగబాల సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. నాగబాల సురేష్ కుమార్ నిర్మించిన లఘుచిత్రం ఆధ్యాత్మికతను చాటింది.

'ఉస్మానియా'లో ఆహ్లాదం

ఆస్పత్రి ఖాళీ స్థలాల్లో పార్కుల అభివృద్ధి

సాక్షి, సిటీబ్యూరో: వివిధ రుగ్మతలతో బాధపడుతూ చికిత్సల కోసం ఆస్పత్రికి వచ్చే వారికి ఉత్తమ వైద్యసేవలు అందించడమే కాకుండా సేదతీరేందుకు ఆహ్లాదకర వాతావరణం పెంపొందించాలని ఉస్మానియా ఆస్పత్రిపాలనా యంత్రాంగం భావిస్తోంది. ఇందుకోసం ఆ స్పత్రి ఆవరణలో భవనాలకు ఇరువైపులా మూసీనదికి ఆనుకున్న ఉన్న ఖాళీ స్థలాల్లో పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిఫ్(పీపీపీ) ప్రాతిపదికన పార్కులను అభివృద్ధి చేయనుంది. ఔత్సాహిక కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలకు ఆయా స్థలాలను అప్పగించాలని భావిస్తుంది. ఆస్పత్రి ఆవరణలో ఔ షధ గుణాలు కలిగిన మొక్కలతో పాటు పూలు, సువాస నలు వెదజల్లే తీగజాతి మొక్కలు నాటడం వల్ల రోగులు త్వ రగా కోలుకోవడానికి దోహదపడుతాయని భావిస్తుంది.

కబ్జాలు, బయటి వ్యక్తుల ప్రవేశానికి చెక్

చారిత్రక ఉస్మానియా జనరల్ ఆస్పత్రి 27 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఏడు ఎకరాల విస్త్రీర్ణంలో భవనాలు ఉన్నాయి. మిగిలినదంతా ఖాళీగా ఉంది. 1925లో 450 పడకల సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం 1100 పడకలకు పెంచారు. ఆస్పత్రి ఔట్‌పేషంట్ విభాగానికి రోజుకు సగటున 1500 నుంచి 2000 మంది రోగులు వస్తుండగా, ఆయా ఇన్‌పేషంట్ వార్డుల్లో నిత్యం 1200 మంది వరకు చికిత్స పొందుతుంటారు. వీరికి సహాయంగా మరో 1500 మంది వరకు వస్తుంటారు. ఆస్పత్రికి నాలుగు వైపులా నాలుగు గేట్లు ఉండటం, సరైన భద్రతా చర్యలు లేకపోవడం వల్ల బయటి వ్యక్తులు సులభంగా లోనికి చొరపడుతున్నారు. తమ వాహనాలను ఇష్టం వచ్చినట్లు నిలిపివెళ్తున్నారు. రోగుల రాకపోకలకు ఇది కొంత ఇబ్బందిగా మారుతోంది.



విశాలంగా ఉన్న ఆస్పత్రి ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయక పోవడం వల్ల ఆయా ఖాళీ ప్రదేశాల్లో వ్యర్థాలు భారీగా పేరుకుపోయి, దుర్వాసన వెదజల్లుతున్నాయి. పరోక్షంగా వివిధ ఇన్‌ఫెక్షన్లకు కారణమవున్నాయి. రోగులకే కాదు వైద్యులకు కూడా కొంత ఇబ్బందిగా మారింది. ఖాళీ ప్రదేశాల్లో పచ్చ నిగడ్డితో పాటు, రంగురంగుల పూలు, ఔషధ మొక్కలు నాటి ఆస్పత్రిలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం ద్వారా ఇతరుల వాహనాలు లోనికి రాకుండా నియంత్రించడంతో పాటు ఖాళీ స్థలాలు కబ్జా కాకుండా కాపాడుకోవచ్చు.

త్వరగా కోలుకునేందుకు అవకాశం

రకరకాల పూల, పండ్ల, ఔషధ మొక్కలు పెంచి, వాటి సువాసనల మధ్య సేద తీరేందుకు రోగులకు అవకాశం ఉంటుంది. రోగులకు రోజుల తరబడి నాలుగు గోడల మధ్య గడిపేకంటే రోజు రెండు మూడు గంటల పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో గడపడం వల్ల మాసిక ఆందోళన నుంచి దూరమైన త్వరగా కోలుకకునేందుకు అవకాశం ఉంటుంది.

– డాక్టర్ నాగేందర్, సూపరింటెండెంట్, ఉస్మానియా జనరల్ ఆస్పత్రి

కేసీఆర్‌ను కలిసిన టీజీఓ నేతలు



ముఖ్యమంత్రిని కలిసిన మమత..చిత్రంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

కుత్బుల్లాపూర్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం నగరంలోని ప్రగతినగర్‌లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును టీజీవో రాష్ట్ర అధ్య క్షురాలు వి.మమత, సంఘం గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వి. శ్రీనివాస్‌గౌడ్ లతో పాటు కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గోల్కొండ కోటకు రికార్డు ఆదాయం

గోల్కొండ: గోల్కొండ కోటకు నూతన సంవత్సరం రోజున రికార్డు సంఖ్యలో పర్యాటకులు వచ్చారు. కోట చరిత్రలోనే మొట్టమొదటి సారిగా జనవరి 1వ తేదీన ఒకే రోజు రూ. 4.80 లక్షలు ఆదాయం వచ్చింది. వారం రోజులుగా కోటకు ప్రతినిత్యం వేల సంఖ్యలో పర్యాటకులు వస్తున్నందున కోట సీనియర్ పరిరక్షణ అధికారి ఎ. భాను ప్రకాశ్ వర్మ ముందు జాగ్రత్తగా సోమవారం నాలుగు అదనపు బుకింగ్ కౌంటర్‌లు ఏర్పాటు చేశారు. దీంతో కౌంటర్ వద్ద తొక్కిసలాట జరగకుండా పర్యాటకులు సులువుగా టికెట్ తీసుకున్నారు. అంతేకాకుండా కోటలోకి వెళ్లడానికి సిపి కార్యాలయం వైపు నుంచి కూడా పర్యాటకులను లోపలికి అనుమతించారు. సోమవారం 4 గంట వరకు పిల్లలు, పెద్దలు కలుపుకుని కోటకు మొత్తం 50 వేల మంది పర్యాటకులు వచ్చార ని సిప ఏ భానుప్రకాశ్ వర్మ తెలిపారు.

ప్రజాపోరాటాలు ఉధృతం చేద్దాం

వైఎస్సార్‌సీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి

సాక్షి,సిటీబ్యూరో: రెండు తెలుగు రాష్ట్రాల్లో పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, మరింత చైతన్యవంతం చేద్దామని, అదే సమయంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాపోరాటాలే శ్వాసగా తిరుగులేని ప్రత్యామ్నాయ శక్తిగా ఆవిర్భవించిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని గుర్తు చేశారు. ఈ ఏడాది పూర్తి చేసుకుంటే నేరుగా మనముందు సాధారణ ఎన్నికలే ఉంటాయన్నారు. ప్రతిక్షణం ఎంతో విలువైనదని సూచించారు. పార్టీ శ్రేణులంతా జాగరూకతతో మెలగాల్సిన సమయం ఇదేనన్నారు. మనం ప్రజల్లో మమేకమై పనిచేసే కార్యక్రమాలు, ఏపీ ప్రజల అభ్యున్నతికి, అవినీతి, ప్రజాకంటక చంద్రబాబు పరిపాలనకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్రకు మరింత బలం చేకూర్చేవిగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తనను కలిసిన పార్టీ కార్యకర్తలు, నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ శేరిలింగపల్లి కో ఆర్డినేటర్ బసిరెడ్డి బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి పాలెం రఘునాథ రెడ్డి, పార్టీ జీహెచ్ఎంసీ జనరల్ సెక్రటరీ ఇమామ్ హుస్సేన్, హబీస్‌పేట్ డివిజన్ అధ్యక్షులు అజయ్‌బాబు, అధ్యాపకులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సజ్జల రామకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నేటినుంచి నగరంలో బీఎస్ఎన్ఎల్ మెగా మేళా

సాక్షి,సిటీ బ్యూరో: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ మేగా మేళా ఈ నెల 2 నుంచి 6 వరకు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ టెలికం జిల్లా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ (పీజీఎం) రాంచంద్రం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్– రంగారెడ్డి పరిధిలోని ముఖ్య కూడళ్లలో నిర్వహించే మేగా మేళాలో ఉచితంగా సిమ్ అందజేస్తామన్నారు. పాస్‌పోర్టు ఫోటో, ఆధార్ జిరాక్స్ సమర్పించి కొత్త కనెక్షన్లను పొందవచ్చన్నారు. ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బాండ్ కనెక్షన్లు కూడా బుక్ చేయవచ్చన్నారు.

పీఎఫ్ కార్యాయలయంలో న్యూ ఇయర్ జోష్



బర్కత్‌పురలోని పీఎఫ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తున్న సిబ్బంది

కాచిగూడ: బర్కత్‌పురలోని ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, అధికారులు అందరూ కేక్ కట్‌చేసి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పీఎఫ్ కమీషనర్ కె.సుబ్రహ్మణ్యం, జేవీఎస్ కుమార్, కె.వెంకటేశ్వర్లు, వాసవి, శ్రీలక్ష్మీ, తానయ్య, శివలింగం, టి.లక్ష్మయ్య గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

'నిరంతర విద్యుత్' ప్రారంభం

శామీర్‌పేట్: రైతులు 24గంటల నిరంతర విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్ రావు, టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండి రఘుమారెడ్డిలు తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి మండలంలోని పోతాయిపల్లి గ్రామ పరిధిలోని రైతు వెంకట్‌రెడ్డి పొలంలో వ్యవసాయానికి 24గంటల విద్యుత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల బాధలను తొలగించేందుకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నారని ఆ విద్యుత్‌ను రైతులు సక్రమంగా ఉపయోగించుకుని సంవత్సరానికి మూడు పంటలు పండించాలని కోరారు. ఆటోమెటిక్ స్టార్టర్లు స్వచ్ఛందంగా తీసివేయాలని సూచించారు. విద్యుత్ శాఖ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ ఎస్ఈ స్వామిరెడ్డి, ఆర్ఆర్ ఈస్ట్ ఏఈ మోహన్‌రెడ్డి, డీఇ రత్నాకర్‌రావు, ఏఈలు మోష, శ్రీకాంత్, విజయ్‌కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



వెంకట్‌రెడ్డి పొలంలో 24గంటల విద్యుత్ ప్రారంభిస్తున్న సీఎండీలు

పోరాట వీరుల స్ఫూర్తిని కొనసాగించాలి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: యుద్ధవీరుల విజయ దినోత్సవం (విజయ్ దివస్) సోమవారం దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్ వీరులకు నివాళులర్పించారు. దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవం కోసం, కుల వివక్షతకు వ్యతిరేకంగా ఆనాటి ముంబాయి రాష్ట్రంలోని పిష్వా, బ్రాహ్మణులకు చెందిన 28 వేల మంది సైన్యంపై కేవలం 500 మంది మహర్ పోరాట సైనికులు తిరుగుబాటు చేసి అణగారిన వర్గాలను సామాజికంగా విముక్తి చేశారని అన్నారు. జనవరి1, 1818 నాడు జరిగి నేటికి 200 సంవత్సరాలు అయిందని అన్నారు. మహర్ వీరుల పోరాట స్ఫూర్తిని స్మరించుకోవటం గర్వంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 1న మహర్ వీరుల విజయ్ దివస్‌ను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి సంకు శ్రీనివాస్, జాతీయ ఉపాధ్యక్షులు వడ్డి శ్రీనివాస్, నాయకులు మట్టి రాజు, కె.బాబురావు, గ్రేటర్ అధ్యక్షులు అర్షల రాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

నుమాయిష్ షురూ

78వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన సోమవారం సాయంత్రం నాంపల్లిలో ప్రారంభమైంది. 45 రోజుల పాటు ఇక నగరంలో సందడి నెలకొంటుంది. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 10.30 వరకు నుమాయిష్ ఉంటుంది. దాదాపు 2600 స్టాల్స్‌లో దేశ విదేశీ వస్తువులు లభిస్తాయి.

– సాక్షి, సిటీబ్యూరో



ఎగ్జిబిషన్ టాయ్‌ట్రైన్‌లో మంత్రి ఈటల





ఎగ్జిబిషన్ ప్రారంభ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రులు కడియం, మహమూద్ అలీ, ఈటల



ప్రారంభ వేడుకకు హాజరైన ప్రజలు

కరాటేలో ప్రతిభ చూపిన అమృత



అలిండియా కరాటే ఫెడరేషన్ కప్‌లో బంగారు పథకాలు సాధించిన బాలికలు

చిక్కడపల్లి: ముంబాయి శివాజీ రాజేబొస్లే కాంప్లెక్స్‌లో ఆలిండియా కరాటే ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే ఫెడరేషన్ కప్ పోటీల్లో గాంధీనగర్‌లోని అభ్యుదయ విద్యార్థులు ప్రతిభ చూపారు. బాలికల విభాగంలో అండర్ 13 సంవత్సరాల విభాగంలో అమృత, బంగారు పతకం, రజిత సిల్వర్‌పతకం సాధించారు. అండర్ 10 సంవత్సరాలుగా విభాగంలో గణ సంతోషిని కాంస్య పతకం సాధించారు. సోమవారం టీమ్ మేనేజర్ , కోచ్ డాక్టర్ జి.ఎస్. గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

హైదరాబాద్ | మంగళవారం | జనవరి | 2 | 2018



SPOKEN ENGLISH

■ ఎన్నో ఇనిస్టిట్యూట్‌లలో నేర్చుకున్నప్పటికి ఇంగ్లీషులో మాట్లాడలేకపోతున్నారా? ఎవ్వరికైనా (0-9) ఫార్ములా ద్వారా మీ ఇంటి వద్దనే నేర్పించి ధారళంగా మాట్లాడించగలము ఫోన్: 8341863221 [H-694895]



FLAT FOR SALE

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర ✆ 99493 73454 [B-734]

■ Flat for Immediate Sale Amogha Apartment, Brahmanwadi, Double Bed room, 3rd Floor, 1154 Sq.Ft, 24 hrs Water, Backup 2 min Walkable Distance to Begumpet Rail & Metro Railway Station. Rs.37 Lakhs. 9848456780/ 9701456780 [H-684015]

HOUSE FOR SALE

■ INDP. 30 L & Duplex హౌస్ HMDA హయత్‌నగర్ హైవే గేటెడ్ కమ్యూనిటీ అన్ని వసతులు లోన్స్ భీమ్ రెడ్డి. 8885060741, 8885060742. [HA-17067]

PLOT FOR SALE

■ వరంగల్ హైవే ఫేసింగ్ L.P.No. 96/2016 గేటెడ్ లే-అవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు. సంప్ర: 7702113618 [HA-749]

■ రాజేంద్రనగర్ రింగ్‌రోడ్ (హిమయత్ సాగర్)కు 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్ స్టాండ్‌కు) 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. 100 గజాలు-1,50,000/- (EMI- కలదు) స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. Maathrubhoomi Housing Pvt. Ltd. ఫోన్: 8374445619. [HA-0085]

■ భువనగిరి బైపాస్‌కి 1/2 KM చేరువలో నీలగిరి థియేటర్ ప్రక్కన Prime లోకేషన్‌లో HMDA అప్రూవ్డ్ లే-అవుట్ నందు బ్యాంక్ లోన్ సదుపాయంతో ప్లాట్లు. ఫోన్: 9396882299, 9177151699. [HA-728]

■ Adibatla HMDA అప్రూవ్డ్ All డెవలప్డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-921]

■ ఇల్లు కట్టుకోవడానికి 60గ॥. 69 వేలకే Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణభూమి 70% కే. రిజి॥ & మిగతా లోన్. ఫోన్: 9542877779. [HA-729]

■ యాదాద్రి, సురేంద్రపురి వెనుక 1 KM, యాదాద్రి టెంపుల్‌కి 2KM, యాదాద్రి MMTSకి 1KM & WGL హైవేకి 0.5 KM గే॥ కమ్యూ॥ ప్లాట్స్ గ॥ రూ. 3999/- పిక్స్. 9949973873. [H-695200]

■ గృహ నిర్మాణానికి అనుకూలం 100 గ॥ 99 వేలకే Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ 50% కే. రిజి॥ & 50% వాయిదాలు, ఆఫర్ 10 కస్టమర్లకు. ఫోన్: 9542967615. [HA-730]

■ ఆంధ్ర రాజధానికి వెళ్లే రోడ్డులో ప్రముఖ ప్రాజెక్టు ప్రక్కన అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తక్కువ ధరలో ప్లాట్స్ చ॥గ॥ 3900/-, 2,900/- Hyd నుండి కారు సైట్ ట్రిప్ కలదు. ఫోన్: 8465024607 [HA-15069]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,50,000/- మాత్రమే, (నెలకు 5 వేలు EMI) ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ. Maathrubhoomi Housing Pvt. Ltd. ఫోన్: 8185936389. [H-684301]

■ శంషాబాద్ దగ్గరలో 100 చ॥గ॥ 1,25,000/- మాత్రమే గేటెడ్ కమ్యూనిటీ క్లియర్ టైటిల్ స్పాట్ రిజిస్ట్రేషన్ సెక్యూరిటీ EMI కలదు. ఫోన్: 8340900084. [HA-10506]

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్ రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు, చ॥గ॥ రూ. 4900/-, 7900/- మీ సొంతం. ✆ 93906 65999 [B-733]

■ నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో NH-9, బి.టి. రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్, చ॥గ॥ రూ. 1900/-, 2900/-,4500/-,6500. ✆ 99897 89749 [B-737]

WANTED

■ స్థలములు కావలెను. Wanted Lands సంప్ర॥ 7060155247, 8449459755 [G-607]



FOR SALE

■ మెట్రో ఎలక్ట్రానిక్స్ LED, LCD, TV'S, I Phones, Smart Phones, Fridges Brand New తక్కువ %తో కొనబడును. అమ్మబడును. ఫోన్: 8885588055 [H-695815]

■ రుద్ర ఎలక్ట్రానిక్స్. LED, LCD, TV'S, Smart Phones, Laptops, AC, Fridge Brand New అమ్మబడును, కొనబడును. Ph:9642592872, 8008833050 [H-695923]

ASTROLOGY



■ శ్రీ హనుమాన్ జ్యోతిష్యాలయం శ్రీ పండిత్ T.R. శాస్త్రి గారు ప్రఖ్యాత జోతిష్యులు శ్రీహనుమాన్ ఉపాసకులు గత 30సం॥లుగా హైదరాబాద్ నగరంలో నివసిస్తున్నారు. జన్మ పత్రిక, మీ రెండు హస్తరేఖలు, ఫోటో చూసి మీ జీవిత సంపూర్ణ భవిష్యత్తును శాస్త్రోక్తముగా తెలుపగలరు, విద్య, పరీక్ష, ఉద్యోగం, వ్యాపారంలో లాభనష్టాలు, వైవాహిక సమస్యలు, సంతానం, వాస్తుదోషం, ఆరోగ్యం, ప్రేమ వివాహం మొ॥ స్త్రీ పురుషుల ఏ సమస్యలకైనా పరిష్కారం తెలుపగలరు. ఫ్లాట్ నెం. 203, కింగ్స్ రెసిడెన్సీ Opp: శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి, శ్రీనగర్ కాలనీ. ఫోన్: 040-48541004, 8296664051. [HA-178]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ మీ బంగారం బ్యాంకుల్లో గాని ఏ ఇతర సంస్థల్లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9550961658. [H-695763]

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Ezyspot.com app Lising ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-694894]

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9885888335. [H-695765]

■ సువర్ణావకాశం: తాకట్టులో ఉన్న మీ పాత బంగారు నగలు మా డబ్బుతో విడిపించి అధిక ధర చెల్లించబడును. DSNR. ఫోన్: 9550075465. [H-695322]

■ బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టులో ఉన్నా మీ బంగారాన్ని విడిపించి మార్కెట్ ధరకు కొనబడును సంప్రదించండి. ఫోన్:8501962695 [H-695920]

■ మీ బంగారం బ్యాంకుల్లో గాని, ఏ ఇతర షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లలో తాకట్టులో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 8008244760. [HA-51445]

■ Aqua Brand వాటర్ ప్యూరిఫైడ్ కంపెనీలో 25 వేల పైన సంపాదించే సొంత వ్యాపార అవకాశం. ఏరియాలవారిగా డీలర్స్/టెక్నీషియన్స్ కావలెను. కొత్తవారికి శిక్షణ ఇవ్వబడును. 8367739716. [H-679698]

■ మీ ఇంట్లో ఉండి క్యాండిల్స్ తయారు చేస్తూ రోజుకి అధిక ఆదాయం పొందండి. మీరు తయారు చేసిన క్యాండిల్స్ మేమే తీసుకుంటాము. శిక్షణ ఫీజు:500/-. Ph:7036583788, 8790356590. [H-695511]

■ మీ బంగారం తాకట్టు ఉన్నచో మా డబ్బుతో విడిపించి తిరిగి డబ్బు సదుపాయం కలదు & ఈ రోజు ఉన్న ఆన్‌లైన్ ధరకు కొనబడును. వెంటనే డబ్బు చెల్లించబడును. ఫోన్: 9133914499, 9133914455. [H-684216]

CHITS & DEPOSITS

■ కపిల్ చిట్స్‌లో 1 నుండి 25 లక్షల వరకు న్యూ చిట్స్ కలవు మరియు పెండింగ్ చిట్స్ ఇప్పించబడును & Open Plots కలవు. సంప్ర: ఉపేందర్‌రెడ్డి-9705713305 [H-684402]

■ మీరు చిట్స్ వేయాలనుకుంటున్నారా? గవర్నమెంట్ షురిటీ లేకుండా చీటి ఇవ్వబడును. ఓపెన్ యాక్షన్ మా వద్ద 1 లక్ష నుండి 5 లక్షల చీట్స్ కలవు. ఫోన్: 8121109109, 9848323439. [H-684452]

HEALTH CARE



AYURVEDIC

■ ఆదివాసి ఆయుర్వేద వనమూలికల నవయవ్వన అద్భుత దివ్య ఔషధం. దాంపత్య సమస్యలకు శక్తి కలిగించును. పురుషుల శరీరము నందు నరాలలో అతి శక్తి పెంచును వయస్సు పైబడిన వారు సైతం వాడ వచ్చును. 9030102200, 9989274075. [HA-750]

YOGA

■ వ్యాస బెంగళూరు అనుబంధంతో యోగా ఇన్‌స్ట్రక్చర్స్ కోర్సు (YIC) జనవరి 7న, 6వ జట్టు ప్రారంభమవుతుంది. సంప్ర: 9394460982, 9440220644. [H-695291]

HOME NEEDS



PEST CONTROL

■ Reddorkins Pest Control: కాక్రోచ్ జెల్ రూ.499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనెటీగలు, దోమలు. ఫోన్: 9989956152. [HA-51404]

PERSONAL CARE



CHANGE OF NAME

■ I, MEKA BINDU CHITRA , R/o Flat no 301, Plot no 254, HIG 6th phase, KPHB, Kukatpally, Hyderabad, have changed my name to MUTHUNENI BINDU [UA-11021]

OLD AGE HOME

■ మీన్స్ వృద్ధుల సేవాసంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్యభోజనం, వసతి. అతితక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 9346129995, 9391039990. [H-684005]

TOURS & TRAVELS



■ జనవరి 19న గోవాసిటీ+కర్ణాటక 20క్షేత్రాల ACయాత్ర, జనవరి30న శిరిడి+5జ్యోతిర్లింగాలతో 21క్షేత్రాల యాత్ర, ఫిబ్రవరి8న రామేశ్వరం+30క్షేత్రాలు లక్ష్మీటూర్స్ 98662 46466 [B-579398]

■ 19/2 పూరీ, బైద్యనాథ్, కామాఖ్యా, గంగాసాగర్ యాత్ర 15 రో॥ 18 క్షే॥ 30/4 నేపాల్, ముక్తినాథ్, అయోధ్య, నైమిషారణ్య యాత్ర. 14 రో॥ 12 క్షే॥ 17/5 చార్‌ధామ్ యాత్ర. శాస్త్రీ. ఫోన్: 7382006226 [HA-10776]



■ ఇంట్లో ఉంటూ వృద్ధుల, రోగుల సేవ చేయుటకు మరియు పిల్లల పోషణకు స్త్రీ/ పురుషులు కావలెను. మంచి జీతం+ భోజనం + వసతి ఉచితం. సంప్ర: 8367662301. [H-695432]

■ సెక్యూరిటీ, సూపర్‌వైజర్స్, గార్డ్స్ కావలెను. పనిచేయు స్థలము, సికింద్రాబాద్, హైటెక్ సిటీ, సాఫ్ట్‌వేర్ కంపెనీలో 8 Hrs. Duty, 26 Days. 9701900766, 7799709746. [HA-4651]

■ ఇంట్లోవుండి ఇంటిపని వంటపని చేయుటకు & చిన్న పిల్లలను చూసుకొనుటకు ఆడపనిమనిషి కావలెను. జీతం: 7వే-8వేలు ఇంట్రెస్ట్ ఉన్న రామాంతపూర్‌కు వచ్చి కాల్ చెయ్యండి. Ph: 9010000536, 9700833449. [H-695099]

■ ఉద్యోగ అవకాశం. ప్రముఖ కంపెనీలో Job చేయుటకు యువకులు కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 12,000/- + ఇన్సెంటివ్స్ (నో టార్గెట్) Q: 10th/ఇంటర్/డిగ్రీ పాస్/ఫెయిల్. కన్సల్టెన్సీ కాదు. A: 18-30, ఫ్రెషర్స్‌కు 2 నెలలు ట్రైనింగ్ ఇచ్చి ఫిక్స్‌డ్ సాలరీ ఇవ్వబడును. Ph: 7893393129. [H-695096]

■ UBER Bike Taxi : మీ 2 వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి రూ. 100/- సంపాదించండి. వెంటనే 040-39594004 పై కాల్ చేయండి. [H-679934]

■ L.B. నగర్‌లో మా సంస్థలో పనిచేయుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థులు కావలెను. వ: 18-40సం॥, Q: 10th-డిగ్రీ, పార్ట్/ ఫుల్ టైం. జీ: 7-10వేలు. ఫోన్:9618117892, 9966278281. [H-695481]

■ మార్కెటింగ్ రంగంలో అనుభవం కల్గినవారు (Male) కావలెను. ఫిక్స్‌డ్ సాలరీ 15,000/- + కమీషన్ (నో టార్గెట్) Q: 10th/ ఇంటర్/ డిగ్రీ/ MBA పాస్/ఫెయిల్, A:20-30Yrs. సంప్ర: 7993757846. [HA-0086]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. ఫంక్షన్ హాల్స్ & స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు పార్ట్ టైం 270/-, ఫుల్ టైం: 550/- డైలీ స్పాట్ పేమెంట్స్ రూం+ ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు) 9154097615 [H-695634]

■ స్పాట్ జాయినింగ్ Sal: 12,000 to 20,000/- ప్రైవేట్ బ్యాంక్ ఏజెన్సీలలో 300 ఖాళీ పోస్టులకై తెలుగు మాట్లాడే M/F స్టాఫ్ కావలెను. ఆల్ ఏరియాస్ P/F టైం. Q: 10 to P.G., Age: 18 to 35. ఫోన్: 9515313987. [H-684454]

■ MNC బ్యాంక్స్ DSA & BPO లలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. 9000734626, 9951312464. [H-695764]

■ ప్రముఖ కం.లో సెక్యూరిటీ గార్డ్స్ (M/F) లేడీ గార్డ్స్, ASO ఫీల్డ్ ఆఫీసర్స్, హౌస్ కీపింగ్, (M/F) టెలీకాలర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. 7660097618, 7660081954. [HA-51386]

■ ప్రముఖ స్టార్ హోటల్స్‌కై కిచెన్ క్లీనింగ్ బాయ్స్ వెంటనే కా॥. జీ: 9,500/- 8గం॥ 26 రో॥ ఉచిత భోజనం+ రూమ్ కల్పించబడును. ఫోన్:9491282464, 9705248330. [HA-8769]

■ మీరు మీ ఇంట్లోనే ఉంటూ సంపాదించుకొనే అవకాశం టికిలి డిజైన్ చేస్తూ రోజుకి ఎక్కువ సంపాదించుకోవచ్చు. (ట్రైనింగ్ ఇవ్వబడును) డైరెక్ట్ 100% గ్యారంటీ. సంప్ర॥ 9100410961. [H-695628]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ టీమ్స్ & ఎగ్జిక్యూటివ్స్ వెంటనే కావలెను. మంచి జీతం+ కమీషన్ కలదు. సంప్ర:8919109679, 8686145177. [H-695707]

■ అర్జెంటుగా ప్రముఖ డెలివరీ కం॥లకు (300) మంది టె॥ కాలర్స్, డే॥ఎంట్రీ, ప్యాకింగ్, కలెక్షన్ (డె॥- Bike must) M/F స్టాఫ్ Q: 10- డిగ్రీ, జీ॥ 10K- 15K+ పెట్రోల్ Twin City అన్ని ఏరియాలకు. ఫోన్: 9989423723 [H-695198]

■ సాఫ్ట్‌వేర్ ఆఫీస్, హాస్పిటల్స్, పెట్రోల్ బంక్ హౌస్‌కీపింగ్ లేడీస్, ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్, హెల్పర్స్, క్యాషియర్స్, లేడీ రిసెప్షనిస్ట్, S.R.నగర్, పంజాగుట్ట, లకిడికాపూల్, ఘట్‌కేసర్, షాద్‌నగర్. రూం+ మీల్స్. ఫోన్: 7207205071, 64640071. [H-694935]

■ హైదరాబాద్‌లో హౌస్ కీపింగ్ కొరకు 20 మంది సిబ్బంది స్త్రీ/ పురుషులు కావలెను. వయస్సు 45 సం॥లోపు, జీ: 6-12వేలు. ఉచిత వసతి+భోజనం. 7680021983, 7799678983. [H-695485]

■ స్త్రీ/పు॥లు సె॥గార్డ్స్ 8గం॥ 12వేలు, 12గం॥లు 10 to 18వేలు ASO జీ: 10 to 20వేలు, హౌ॥కీ॥ బాయ్స్, సూ॥వైజర్స్, రూం+ మీల్స్ ఫ్రీ. ఆల్ ఏరియాస్. PVR సర్వీసెస్. ఫోన్: 9989537007. [H-695199]

■ హోటల్‌లో పనిచేయుటకు సౌత్ ఇండియన్ టిఫిన్స్ మరియు చైనీస్, టీ, బిర్యానీ, షోర్మా మాస్టర్స్ కావలెను. మంచి జీతం+ PF +ESI. Ph: 9704731479. [H-684016]

■ "CMK కరాటె యునిఫామ్స్ ఆఫీస్" నందు పని చేయుటకు అర్జెంటుగా "లేడీ హెల్పర్లు" కావలెను. Qly: 7th Pass/Fail. ఆఫీస్:- న్యూ మారుతినగర్, కొత్తపేట్. 9346127174/ 9908011895 [H-684173]

■ యూసఫ్‌గూడలో తెలుగులో మాట్లాడ కలిగే టెలికాలర్స్ M/F & ఎగ్జిక్యూటివ్స్ IDEA STORE కొరకు కా॥ QLY: 10th, Age: 18-25, జీతం + High ఇన్సెంటివ్స్. 9290560065/9848006531. [H-695078]

■ ప్రముఖ Broad Brand కం॥లో టెలీకాలర్స్‌గా పని చేయుటకు 1 సం॥ అనుభవం కలవారు కా॥ జీతం: 8000- 15000 Qly: 10th- డ్రిగీ, SR నగర్, సంప్ర॥ 7893505609, 9502581543 [H-695429]

■ కన్సల్టెన్సీ కాదు బాలానగర్, L.B.నగర్, హయత్‌నగర్, చింతల్, మియాపూర్ ఏరియాల్లో హెల్పర్స్, ప్యాకర్స్, సూ॥వైజర్స్ కా॥. జీ॥ 11- 18K. రూం+మీల్స్+బస్ సౌకర్యం. 7799470971. [H-695921]

ఈశ్వరమ్మా.. వందనం



అమీర్‌పేట: నాలుగు తరాలవారంతా కలిసి వందో జన్మదిన వేడుకలు వైభవంగా జరపడంతో ఆ వయోవృద్ధురాలి కళ్లలో ఆనందం వెల్లివిరిసింది. సోమవారం అమీర్‌పేట డివిజన్‌లోని బీకేగూడ చౌరస్తాలో నివసిస్తున్న ఈశ్వరమ్మ నూరవ పుట్టినరోజును కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా రెవెన్యూ విభాగం స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేసిన లక్ష్మారెడ్డి సతీమణి ఈశ్వరమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. 99 ఏళ్లు బతికిన లక్ష్మారెడ్డి రెండేళ్ల క్రితం మృతి చెందారు. ఈశ్వరమ్మ తన 100వ పుట్టిన రోజును కొడుకులు, కూతుళ్లు 25 మంది మనవళ్లు, మనవరాళ్లతో పాటు ఐదుగురు ముని మనవళ్ల సమక్షంలో జరుపుకొన్నారు. ఈశ్వరమ్మ ఇప్పటికీ నిత్యం పూజలు చేస్తుంటారు. భక్తి పాటలు పాడుతూ తన పనులు తానే చేసుకుంటున్నారు. చక్కటి ఆరోగ్యం, కంటి చూపు కలిగి ఉన్నారు. అందరినీ పేరుపేరునా పలకరిస్తుంటారని కుమారులు, కోడళ్లు తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యం



మంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పుట్లా శ్రీనివాస్ తదితరులు

సుల్తాన్‌బజార్: తెలంగాణ రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ వైద్యులు సమర్థంగా పనిచేయాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఛాంబర్‌లో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పుట్లా శ్రీనివాస్ నేతృత్వంలో వైద్యుల బృందం మంత్రి లక్ష్మారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తూనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా చర్యలు చేపడుతోందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం సెక్రటరీ జనరల్ డాక్టర్ రవిశంకర్, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వీరేశం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ మోహన్ గుప్తా, సత్యనారాయణ, యాకేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛత'కు ప్రతిజ్ఞ



సాక్షి, సిటీబ్యూరో: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ డా.బి.జనార్దన్‌రెడ్డి, జోనల్ కమిషనర్ హరిచందన, అడిషనల్ కమిషనర్లు రవికిరణ్, జయరాజ్ కెన్నెడి, భాస్కరాచారి, చీఫ్ ఇంజినీర్ సురేష్‌కుమార్, చీఫ్ సిటీప్లానర్ దేవేందర్‌రెడ్డి సహా పలువురు డిప్యూటీ కమిషనర్లు, శాఖాధిపతులు స్వచ్ఛ నగరం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ సంవత్సరం హైదరాబాద్‌ను స్వచ్ఛ ర్యాంకింగ్‌లలో మొదటి స్థానంలో నిలిపేందుకు 'నేను మారుతాను' శీర్షికన పది అంశాలతో ప్రతిజ్ఞ పత్రాన్ని రూపొందించారు. దీనిని అడిషనల్ కమిషనర్ (పరిపాలన) శంకరయ్య చదవగా మిగతావారు ఆయనతో గొంతుకలిపి ప్రతిజ్ఞ చేశారు.

2019లో అధికారం మాదే

కాచిగూడ: వచ్చే 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. సోమవారం రాత్రి బర్కత్‌పురలోని గుజరాత్ భవవన్‌లో బీజేపీ నగర కార్యవర్గ సమావేశం ఆ పార్టీ నగర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి.. 2019లో జరిగే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామన్నారు. అందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లవేళలా సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ సిద్ధాంతాలను, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిలో చైతన్యం తేవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని, అందుకు అనుగుణంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలన్నారు. బీజేపీ శాసనసభా పక్షనేత, ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. పాతబస్తీలో మెట్రోరైలు రాకుండా మజ్లిస్ పార్టీ అడ్డుకుంటోందని, ఆ పార్టీ ఎత్తుగడలను అధిగమించి ప్రజలకు మెట్రోరైలు సౌకర్యం కలిగించేలా ఉద్యమిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం ఎజెండాను అమలు చేయాలని చూస్తే దానికి వ్యతిరేకంగా పోరాడతామన్నారు. కార్యక్రమంలో ఎంపీ బండారు దత్తాత్రేయ, ఇంద్రసేనా రెడ్డి, ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి, బి.వెంకట్‌రెడ్డి, వెంకట రమణి, కన్నె రమేష్‌యాదవ్, కన్నె ఉమారాణి, రామన్‌గౌడ్, సల్లానరేందర్, సుభాష్ చందర్‌జీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

స్వల్పంగా పెరిగిన కనిష్ట ఉష్ణోగ్రతలు

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. సోమవారం కనిష్టంగా 14.9 డిగ్రీలు, గరిష్టంగా 30.8 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న 24 గంటల్లో ఉష్ణోగ్రతల్లో స్వల్ప హెచ్చు తగ్గులుంటాయని బేగంపేట్‌లోని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

సోనోవిజన్ లక్కీడ్రా విజేత యాదవరెడ్డి

కారును సొంతం చేసుకున్న అమీర్‌పేట వాసి



సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని సోమాజిగూడ, మలక్‌పేట సోనోవిజన్ షోరూంలలో సోమవారం రాత్రి లక్కీ డ్రా నిర్వహించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే లక్ష్మణ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయా షోరూమ్‌ల్లో వివిధ ఎలక్ట్రానిక్స్ వస్తువులను కొనుగోలు చేసిన వినియోగదారుల సమక్షంలో డ్రా తీశారు. లక్కీ డ్రాలో భాగంగా అమీర్‌పేటకు చెందిన డి.యాదవరెడ్డి (కూపన్ నంబర్ 057010) ఫోర్డ్ ఆస్ప్రైరిన్ కారును గెలుపొందినట్లు ఆ సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ పి.భాస్కరమూర్తి తెలిపారు.

న్యూఇయర్ వేడుకల్లో త్రోబాల్ కెప్టెన్ ఇందూ




హిమాయత్‌నగర్: నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నెక్లెస్ రోడ్డులోని పార్క్ హయత్ హోటల్‌లో జరిగిన ఈవెంట్‌లో త్రోబాల్ కెప్టెన్ ఇందూ జగడ్డం, అయేషాలు సందడి చేశారు.

సాక్షి
హైదరాబాద్
మంగళవారం I జనవరి I 2 I 2018

మేడ్చల్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

మేడ్చల్:	98491 37477
మేడ్చల్ రూరల్:	99125 61272
కీసర:	98480 45565
ఘట్‌కేసర్:	92462 08881
ఘట్‌కేసర్ టౌన్:	93900 05133
శామీర్‌పేట్:	96669 22234
జవహర్‌నగర్:	97053 47206



వైభవంగా లక్ష దీపార్చన





మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం లక్ష దీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చక గురుస్వామి ఇంద్రకంటి క్రిష్ణమూర్తి గురుస్వామి నేతృత్వంలో మహపడి పూజను నిర్వహించి సోమవారం సాయంత్రం లక్ష దీపాలను వెలగించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో గురుస్వాములు రాజేశ్వర్‌గురుస్వామి, గురుస్వాములు నారెడ్డి నందారెడ్డి, మండల మురళీధర్, నర్సింహ్మా, రామశర్మ, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబురం



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మండల టీఆర్‌ఎస్ నాయకులు



ముగ్గులు వేస్తున్న మహిళలు



పూడూర్‌లో యాదవ సంఘంలో నూతన సంవత్సర వేడుకలు



జవహర్‌నగర్‌లో న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్న దివ్యాంగులు, మహిళలు



ఘట్‌కేసర్‌టౌన్‌లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



ఎమ్మెల్యేను కలిసిన కీసర మండల ప్రజాప్రతినిధులు

మేడ్చల్ జోన్ బృందం: నూతన సంవత్సరం వేడుకలను మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. 2017 కు వీడ్కోలు పలుకుతూ 2018 కి స్వాగతం పలుకుతూ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి న్యూఇయర్‌కు స్వాగతం పలికారు. మహిళలు ఉదయం ఇళ్ల ముందర రంగురంగుల ముగ్గులతో లోగిళ్లను అందంగా అలంకలరించారు. కొత్త సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



సెలబ్రిటీ క్లబ్‌లో న్యూ ఇయర్ వేడుకలు



జవహర్‌నగర్‌లోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న చిన్నారులు

ఎమ్మెల్యేను కలిసిన నేతలు

కీసర: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిని కీసర మండల వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, టీఆర్‌ఎస్ నేతలు కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కౌకుట్ల చంద్రారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మోర రవికాంత్, నేతలు మాదిరెడ్డి బండారు మల్లేష్ యాదవ్ తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్యసేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ క్లస్టర్ పరిధిలోని ఫిర్జాదిగూడ, దేవేందర్‌నగర్‌లో మంగళవారం 104 వైద్యసేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

వైభవంగా సామూహిక మహా పడిపూజ



కీసర: మండలంలోని రాంపల్లి గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గ్రామంలోని రామాలయ దేవాలయం వద్ద నిర్వహించిన సాముహిక అయ్యప్ప దీక్షలో పెద్ద ఎత్తున అయ్యప్పదీక్షదారులు పాల్గొన్నారు. గత 25 ఏళ్లు గా ప్రతి యేడు జనవరి 1న రా మాలయదేవాలయం వద్ద సాముహిక అయ్యప్ప పూజను నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటీ తెలిపింది.

సీఎం కేసీఆర్‌ను కలిసిన సంతోష్‌గౌడ్



కీసర: కీసర మండలం అహ్మద్‌గూడ గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ నేత సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు టీఆర్‌ఎస్ యువజన నేతలు నగరంలోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మజీద్‌లో చోరీ

కీసర: దొంగలు విలువైన వస్తువులను దోచుకెళ్లిన సంఘటన బర్సిగూడ హుసేన్ మజీద్‌లో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. బర్సిగూడా గ్రామంలో గల మజీద్ తాళం పగులగొట్టిన గుర్తుతెలియని దుండగులు అందులో ఉన్న రెండు ఆప్లిపేర్స్(సౌండ్‌సిస్టమ్స్) జనరేట్‌లను దోచుకెళ్లారు.

బీసీ విద్యార్థులకు దుస్తుల పంపిణీ



కీసర: భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల సంక్షేమానికి ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమని బీజేపీ జిల్లాప్రధాన కార్యదర్శి కందాడి సత్తిరెడ్డి అన్నారు. ఆదివారం నాగారం గ్రామంలోని బీసీ విద్యార్థులకు భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో అందజేసిన దుస్తులు, పరుపులను ఆయన పంపిణీ చే శారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నే తలు యాదిరెడ్డి, మల్లేష్‌యాదవ్, సాయినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మహేందర్‌రెడ్డి దంపతులకు ఆశీర్వచనం



మంత్రి మహేందర్‌రెడ్డి దంపతులకు ఆశీస్సులను అందజేస్తున్న వేదపండితులు

కీసర: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం మంత్రి మహేందర్‌రెడ్డి దంపతులకు కీసరగుట్ట వేదపండితులు స్వామివారి ఆశీర్వచనం అందజేశారు. ఈ మేరకు నగరంలోని మంత్రి నివాసానికి తరలివెళ్లిన కీసర గుట్ట వేద పండితులు ఆశీస్సులను అందజేయగా, స్వామివారి మహాప్రసాదాన్ని ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ సునితారెడ్డిలు మాట్లాడుతూ కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలకు ఈ ఏడాది అంతా మంచి జరగాలని కోరుకున్నామన్నారు. వంశపారం పర్యధర్మకర్తలు తటాకం రమేష్, వేదపండితులు మోత్కూరు రవి, తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం వేదపండితులు మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు దేవేందర్‌గౌడ్‌లకూ కీసరగుట్ట స్వామివారి ఆశీర్వచనాన్ని అందజేశారు.


విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

జవహర్‌నగర్: అంబేద్కర్‌నగర్‌లోని విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ సంఘం –2018 క్యాలెండర్‌ను ఆ సంఘం ప్రతినిధులు సోమవారం ఆవిష్కరించారు. అంబేద్కర్‌నగర్ విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ అధ్యక్షుడు రాపాక వెంకటేశ్వర్లుచారి, గౌరవ అధ్యక్షుడు దొంతోజు వెంకటాచారిల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గుడిపెల్లి సోమయ్యచారి, ప్రధాన కార్యదర్శి కర్ణకంటి శ్రీరాములు చారి, సహాయకార్యదర్శి ఎన్.దేవాచారి, కోషాధికారి కాసోజు రాజుచారిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



జగపతిరావు (ఫైల్)

జవహర్‌నగర్: ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. మల్కాజిగిరి మండలం వసంతపురి కాలనీకి చెందిన క్రొవడి జగపతిరావు(74) కాప్రా లక్ష్మీపురికాలనీలో నివాసముండే పద్మ ఇంటికి వచ్చాడు. డిసెంబర్ 31న సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో సమీప ప్రాంతాలలో గాలించినా ప్రయోజనం లేకపోవడంతో సోమవారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెట్టును ఢీకొన్న బైక్

యువకుడి మృతి

కీసర: చెట్టును బైక్ ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని స్నేహకాలనీకి చెందిన వల్లపురాజు(25) కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి తాను పనిచేసే చోటు మండలంలోని అంకిరెడ్డిపల్లినుంచి కీసరకు బైక్‌పై బయలుదేరాడు. మార్గమధ్యలో కీసర సమీపంలోని పెద్దమ్మ చెరువు సమీపంలోని చెట్టుకు అదుపుతప్పిన వేగంతో వచ్చి ఢీకొట్టాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సర్వీస్ రోడ్ల కూడళ్లు.. ప్రమాదాల నిలయాలు

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్



ఘనాపూర్ సర్వీస్ రోడ్డులో ప్రమాదకరమైన కూడలి

ఘట్‌కేసర్‌టౌన్: ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుంచి ఘనాపూర్, అన్నోజీగూడ రాజీవ్ గృహకల్పకు వెళ్లే దారిలోని సర్వీస్ రోడ్ల కూడళ్లలో తరుచుగా ప్రమాదాలు జరిగి స్థానికులు గాయాల భారిన పడుతున్నారు. ఘట్‌కేసర్ నుంచి విజయవాడ వైపు, వీరపట్నం నుంచి ఘట్‌కేసర్‌కు వచ్చే వాహనాలు ఫకీర్‌టెక్యా, ఘనాపూర్ సర్వీస్ రోడ్డు వీయూపీ కూడళ్లలో స్పీడ్ బ్రేకర్లు నిర్మించకపోవడంతో వాహనదారులు వేగంగా ప్రయాణించి ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా అవుటర్ రింగు రోడ్డు అధికారులు స్పందించి ఆయా కూడళ్లలో స్పీడ్ బ్రేకర్లను నిరిమ్ంచాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

అంత్యక్రియలకు భాస్కర్‌యాదవ్ ఆర్థిక సాయం



నారాయణ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న భాస్కర్‌యాదవ్

మేడ్చల్: మేడ్చల్ చెక్‌పోస్ట్ ప్రాంతంలో ఓ పేద వ్యక్తి మరణించడంతో ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్‌యాదవ్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. చెక్‌పోస్ట్ వద్ద నారాయణ అనే వ్యక్తి కుటుంబం ఓ గుడిసె వేసుకుని జీవనం సాగిస్తోంది. నారాయణ అనారోగ్యంతో సోమవారం ఉదయం మరణించాడు. పేద కుటుంబం కావడం అంత్యక్రియలు చేసే స్థోమత లేకపోవడం, మగదిక్కు లేకపోవడంతో స్థానిక టీఆర్ఎస్ నాయకుల సమాచారంతో విషయాన్ని భాస్కర్ యాదవ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సూచన మేరకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు భాస్కర్‌యాదవ్ తెలిపారు. భాస్కర్‌యాదవ్ వెంట టీఆర్ఎస్ నాయకులుశేఖర్, యాదగిరి, టింకు ఉన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన బైక్

యువకుడికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన విద్యుత్ స్తంభం

జవహర్‌నగర్: అతివేగంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటనలో యువకుడు తీవ్ర గాయలపాలయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలాజీనగర్‌లో నివసించే జీవన్‌రెడ్డి(20) సోమవారం మధ్యాహ్నం ద్విచక్రవాహనంపై బాలాజీనగర్ నుండి చెన్నాపురం ప్రధాన రహదారిలో ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో వాహనవేగం అతిగా ఉండడంతో అదుపుతప్పి చెన్నాపురం చౌరస్తాలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. దీంతో విద్యుత్ స్తంభం రెండు ముక్కలైంది. జీవన్‌రెడ్డి తలకు బలమైన గాయాలై తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానిక ఆస్పత్రికి తరలించారు. బాలాజీనగర్ నుండి అంబేద్కర్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో స్పీడ్‌బ్రేక్‌లు లేకపోవడంతో యువకులు అతివేగంగా వెళ్లి ప్రమాదాల పాలవుతున్నారని, ఉన్నతాధికారులు స్పందించి ప్రధాన కూడల్లలో స్పీడ్‌బ్రేక్‌లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడిగా రహమాన్



మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్‌తో రహమాన్ తదితరులు

ఘట్‌కేసర్‌టౌన్: కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడిగా ఘట్‌కేసర్‌కు చెందిన రహమాన్‌ను నియమించారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ నివాసంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం రహమాన్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్, బండ్లగూడ నాగేష్‌గౌడ్, పల్లపు రమేష్ పాల్గొన్నారు.

శబరిమలకు బయలుదేరిన స్వాములు



ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ పట్టణంలోని శివారెడ్డిగూడ శ్రీ దండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో శ్రీ ధర్మశాస్త్ర సేవ సమితి సన్నిధానంలో నియమ నిష్టలతో పూజలు ఆచరించిన అంకం రాజుస్వామి ఆధ్వర్యంలోని అయ్యప్పల బృందం సోమవారం శబరిమలకు బయలు దేరారు. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజల అనంతరం వరదాచార్యులుశర్మ స్వాములకు ఇరుముడి కట్టి ఆశీర్వాదించి సాగనంపారు.

బీజేపీ బలోపేతానికి చర్యలు



బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మోహన్‌రెడ్డి తదితరులు

కీసర: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి చర్యలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాంపల్లి దాయర గ్రామంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ ఒక బలమైన శక్తిగా ఎదిగి అధికారంలోకి రానుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్, టీడీపీకి చెందిన సహదేవ్, కిష్టయ్య, చంద్రయ్యలు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, నేతలు ఐలయ్యయాదవ్, అశోక్,నరేందర్, నవీన్, పద్మారావ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలను ఆదుకోవాలి



నిరుపేద చిన్నారులకు దుస్తులను అందజేసిన విజయ్‌కుమార్

ఘట్‌కేసర్: నిరుపేదలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకురావాలని ప్రేమహస్తం పౌండేషన్ వ్యవస్థాపకులు దార్ల విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో సోమవారం సుమారు 100 మంది నిరుపేదలకు దుస్తులను అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ సంపాదనలో కొంత భాగం సమాజిక సేవకు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో పౌండేషన్ ప్రతినిధులు దార్ల ఎలిజబెత్, నాగేశ్వరరావు, జోసెప్, సరళ, రోజ తదితరులు పాల్గొన్నారు.

కాదంటే..కుదరదు..!



- అర్హమైన ఫిర్యాదులన్నీ ఎఫ్ఐఆర్ కావాల్సిందే
- సీసీఎస్ ఆధీనంలో పని ప్రారంభించిన సీఎంసీ
- నమోదులో నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై చర్యలు
- సిటీ బాధితులే సంప్రదించాలి

సాక్షి, సిటీబ్యూరో: ఏదైనా నేరం బారినపడిన బాధితులు అప్పుడు ఎంత బాధపడతారో... కేసు నమోదులో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తే అంతకంటే ఎక్కువ బాధపడతారు. ఇలాంటి సందర్భాల్లో బాధితులకు పోలీసు విభాగం పైనే వ్యతిరేక భావం ఏర్పడుతుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలు అమలవుతున్నప్పటికీ ఇలాంటి బాధితులు ఉన్నారని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాగ్నిజబుల్ అఫెన్సుల్లో పోలీసులకు అందే ప్రతి ఫిర్యాదును తప్పనిసరిగా ఎఫ్ఐఆర్ (ప్రాథమిక సమాచార నివేదిక) నమోదు చేయాలంటూ నగర ఇన్‌చార్జి కమిషనర్ వీవీ శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకుగాను బాధితులకు బాసటగా నగర నేర పరిశోధన విభాగం (సీసీఎస్) కేంద్రంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ మానిటరింగ్ సెల్ (సీఎంసీ) సోమవారం నుంచి పని ప్రారంభించింది. కేవలం నగర కమిషనరేట్ పరిధికి చెందిన బాధితులు మాత్రమే సంప్రదించాలని, ఇబ్బందులు, సమస్యలపై తొలుత ఠాణాల్లో ఫిర్యాదులు చేయాలని ఉన్నతాధికారులు సూచించారు.

పెండింగ్ భయంతోనే అధికం...

ఓ బాధితుడు పోలీసులకు ఆశ్రయించి ఎలాంటి ఫిర్యాదు చేసినా దానిని జీడీ ఎంట్రీ చేసి... తప్పనిసరిగా సీఆర్‌పీసీ (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్)లోని 154వ సెక్షన్ ప్రకారం ఎఫ్ఐఆర్‌గా రిజిస్టర్ చేయాలి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో, నాన్–కాగ్నిజబుల్ కేసులకు సంబంధించిన ఫిర్యాదుల్లో మాత్రం దీనికి న్యాయపరమైన సలహాలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం పోలీసులు మాత్రం దీన్ని పూర్తిగా అమలు చేయట్లేదు. కొన్ని కేసులు త్వరగా పరిష్కారం కావనే ఉద్దేశంతో, మరికొన్నింటిలో అధికారులు నిర్లక్ష్యం, 'స్వలాభం' కారణాలతోనూ ఫిర్యాదులను తొక్కిపెడుతున్నారు. మరోపక్క పోలీసు స్టేషన్ల పనితీరుకు సంబంధించి నిత్యం ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహిస్తుంటారు. ఈ సమీక్షల సందర్భంలో యూఐగా ఉన్న పెండింగ్ కేసులు ఎక్కువగా కనిపిస్తే హెచ్చరికలు తప్పవు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ పనితీరుకు ఉన్న కొలబద్దల్లో పెండెన్సీ తగ్గించడం కూడా ఒకటి. అవి తగ్గకుంటే ఒక్కోసారి మెమోలు కూడా తప్పవు. ఈ భయాల నేపథ్యంలోనే చాలా వరకు పరిష్కారం కావని భావించిన కేసులను పోలీసుస్టేషన్‌లో జీడీ ఎంట్రీలతో సరిపెడుతూ హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, భారీ దొంగతనాల తదితర తీవ్ర నేరాలను మాత్రమే రిజిస్టర్ చేస్తుంటారు. దీని వల్ల గణాంకాల్లో పెండింగ్ కేసుల తక్కువగా కనిపిస్తుంటాయి. కేవలం పరిష్కారం కావని భావించిన కేసుల్లో మాత్రమే కాదు... కొన్ని హైప్రొఫైల్ ఫిర్యాదుల విషయంలోనూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయరు. బాధితులు ఆరోపణలు చేసింది సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వారిపైన అయితే కేసు నమోదుకు మీనమేషాలు లెక్కిస్తారు.

ఇకపై కచ్చితంగా ఎఫ్ఐఆర్...

ఈ పరిస్థితులను పరిగణలోకి తీసుకున్న సిటీ పోలీసు ఉన్నతాధికారులు ఠాణాకు వచ్చే వాటిలో అర్హమైన ఫిర్యాదులన్నీ ఎఫ్ఐఆర్ కావల్సిందేనని స్పష్టం చేశారు. ఫిర్యాదులు, కేసుల నమోదులో పారదర్శకత కోసం సీఎంసీని ఏర్పాటు చేసింది. సీసీఎస్ కేంద్రంగా పని చేసే దీనికి ఏసీపీ స్థాయి అధికారి నేతృత్వం వహిస్తున్నారు. పోలీసుస్టేషన్లలో కేసుల నమోదుకు సంబంధించి ఇబ్బందులు ఎదురైన బాధితులు నేరుగా ఈ కేంద్రాన్ని సంప్రదించవచ్చు. ఇక్కడి సిబ్బంది ఆ ఠాణా అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటూ న్యాయం జరిగేలా చూస్తారు. సదరు ఫిర్యాదు ఏ కారణంగా ఎఫ్ఐఆర్ కాలేదు? అందుకు కారణాలు ఏంటి? తదితరాలను ఆరా తీస్తారు. అర్హమైన కేసుల్లో వెంటనే ఎఫ్ఐఆర్ నమోదయ్యేలా చర్యలు తీసుకుంటారు. ఆ కేసుల దర్యాప్తునూ స్వయంగా పర్యవేక్షిస్తుంటారు. అవసరమైతే నేరుగా సీసీఎస్ అధికారులే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతారు. ఫిర్యాదుల్ని కేసులుగా నమోదు చేయడంలో స్టేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు తేలితే ఉన్నతాధికారులకు నివేదిస్తారు. దీని ఆధారంగా బాధ్యులకు తాఖీదులు ఇవ్వడంతో పాటు ఇతర చర్యలు తీసుకోనున్నారు. ఈ సీఎంసీని నగర పోలీసు విభాగం సిటీ ప్రజలకు న్యూ ఇయర్ గిఫ్ట్‌గా అందించింది.

ముందు ఠాణాలకు వెళ్లాల్సిందే...

ఈ సీఎంసీ కేవలం నగర కమిషనరేట్ పరిధిలో ఉన్న 60 ఠాణాల పరిధికి సంబంధించింది. ఇక్కడి బాధితులు సైతం నేరుగా దీనిని ఆశ్రయించే ఆస్కారం లేదు. తొలుత సంబంధిత పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ఆపై సదరు కంప్లెయింట్‌పై విచారణ జరగకపోయినా, ఎఫ్ఐఆర్ నమోదు కాకపోయినా సీఎంసీకి రావాలి. ప్రస్తుతం దీనికి సీసీఎస్ స్పెషల్ టీమ్–2 ఏసీపీ సీహెచ్‌వై శ్రీనివాస్‌కుమార్ నేతృత్వం వహిస్తున్నారు. ఎఫ్ఐఆర్‌కు సంబంధించిన అంశాలు తప్ప ఇతర వాటిని సీఎంసీ పర్యవేక్షించదు. అసెంబ్లీ సమీపంలో ఉన్న సీసీఎస్ ఆధీనంలోని దీని కార్యాలయం అన్ని పని దినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది.

సీఎంసీ సెల్: 9490157512
ఫోన్స్: 040–23260720/27852041
ఈ–మెయిల్ఐడీ:(cmcdd@hyd.trpolice.gov.in)

కేసు నమోదు

మాదాపూర్: తప్పుడు ఆర్థిక నివేదికలు తయారు చేసి రూ.15 కోట్ల మోసానికి పాల్పడినందుకు సెల్‌కాన్ కంపెనీ డైరెక్టర్ల పై మాదాపూర్ పోలీసులు కంపెనీ డైరెక్టర్లు రేతినేని మురళీ కృష్ణ, రాధాకృష్ణ, కృష్ణపవన్, వై. గురుస్వామి నాయుడుల పై శనివారం కేసు నమోదు చేశారు. ఇటీవల గురుస్వామినాయుడు మిగతా డైరెక్టర్లు కలిసి కంపెనీకి చెందిన సంబంధించి తప్పుడు ఆర్థిక నివేదికలు తయారు చేసి రూ.15 కోట్ల మోసానికి పాల్పడ్డారని, కంపెనీలో 10 శాతం వాటాదారుడైన డైరెక్టర్ స్వప్నకుమార్ కోర్టును ఆశ్రయించడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బైక్ అదుపు తప్పి విద్యార్థి మృతి

ఘట్‌కేసర్: బైక్ అదుపుతప్పడంతో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు నారపల్లి గ్రామానికి చెందిన మోటుపల్లి పోచయ్య కుమారుడు సాయిచరణ్(19) చౌదరిగూడలోని సిద్ధార్థ ఐటీఐ కళాశాలలో చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం అతను తన స్నేహితుడు ఉదయ్, బావ సహదేవ్‌తో కలిసి ప్రతాప్‌సింగారం గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలో నల్లనర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో అతివేగం కారణంగా బైక్ అదుపు తప్పడంతో సాయిచరణ్ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

70 మంది యాచకుల పట్టివేత




చంచల్‌గూడ: యాచక రహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు జైళ్ల శాఖ కంకణం కట్టుకుంది. చంచల్‌గూడలో పురుష, చర్లపల్లిలో మహిళ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో యాచిస్తూ పట్టుబడిన 70 మంది యాచకులను చంచల్‌గూడ ఆనందాశ్రమానికి తరలించారు. అందులో 10 మహిళలు, 60 పురుషులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

అప్పు తిరిగి చెల్లించాలన్నందుకు..

- మారణాయుధాలతో దాడి
- రౌడీ షీటర్ ఘాతుకం
- నిందితుల అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ అశోక చక్రవర్తి



స్వాధీనం చేసుకున్న మారణాయుధాలు

లంగర్‌హౌస్: అప్పు తిరిగి చెల్లించాలన్నందుకు ఇంట్లో చొరబడి మారణాయుధాలతో దాడికి పాల్పడి, నగదు, బంగారం ఎత్తుకెళ్లిన సంఘటన లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆసిఫ్‌నగర్ ఏసీపీ అశోక చక్రవర్తి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. డిఫెన్స్ కాలనీకి చెందిన సయ్యద్ జమీర్ అమ్ము అనే రౌడీ షీటర్ అదే ప్రాంతానికి చెందిన మొహమ్మద్ అబ్దుల్ హకీం వద్ద రెండు నెలల క్రితం రోజు వారి వడ్డీ కింద రూ.20 వేలు అప్పుగా తీసుకున్నాడు. డబ్బు తిరిగి చెల్లించాలని వారం రోజులుగా హకీం అమ్ముపై ఒత్తిడి చేస్తున్నాడు. గత నెల 27న అమ్ము ఇంటికి వెళ్లి డబ్బులు అడగడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. హకీం తనను తిట్టాడని కోపం పెంచుకున్న అమ్ము అతడిని అంత మొందించాలని నిర్ణయించుకున్నాడు. తన బంధువులతో కలిసి 28 తేదీ రాత్రి హకీం ఇంట్లోకి చొరబడ్డాడు. మారణాయుధాలతో వస్తున్న వారిని గమనించిన హకీం బాత్‌రూంలో దాక్కోగా అమ్ము తన అనుచరులతో కలిసి దర్వాజాలు విరగ్గొట్టి, ఇంట్లోని సామాగ్రిని ధ్వంసం చేశారు. అమ్ము కుటుంబీకులను కొట్టి అతని భార్య మెడలోని బంగారు గొలుసుతో పాటు రూ.80 వేల నగదు లాక్కెళ్లాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు లంగర్‌హౌస్ చెరువు వద్ద ఆదివారం రాత్రి అమ్ముతో పాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. సోమవారం అమ్ము,, సయ్యద్ ఇమ్రాన్, మొహమ్మద్ గౌస్, మొహమ్మద్ కరీం, జావెద్ ఖాన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుండి తల్వార్, ఇనుప రాడ్లు, హాకీ స్టిక్స్, కర్రలను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు మొహమ్మద్ అబ్దుల్ కలీం, షేక్ అల్తాఫ్ పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు.

చదువుకోవడం ఇష్టం లేక..

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

తాండూరు రూరల్: చదువుకోవడం ఇష్టంలేక ఓ ఇంటర్ విద్యార్థిని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తాండూరు మండలం ఉద్దాండపూర్ అనుబంధ మైసమ్మతండాలో సోమవారం ఆలస్యంగా వెలుగుచూసింది. కరన్‌కోట్ ఎస్ఐ రేణుకారెడ్డి కథనం ప్రకారం.. తండాకు చెందిన శంకర్, హన్యాబాయి దంపతుల కుమార్తె శ్రీలక్ష్మి(17) స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. తల్లిదండ్రులు వలస వెల్లడంతో ఆమె నానమ్మ శాంతాబాయి వద్ద ఉంటూ చదువుకునేది కొద్ది రోజులుగా శ్రీలక్ష్మి కాలేజీకి వెళ్లకపోవడంతో శాంతాబాయి ఆమెను మందలించింది. దీంతో మనస్తాపం చెందిన శ్రీలక్ష్మి గత నెల 29న ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు, సోమవారం ఉద్దాండపూర్ శివారులో శ్రీలక్ష్మి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి తల్లి హన్యాబాయి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చదువుకోవడం ఇష్టం లేకే శ్రీలక్ష్మి ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబీకులు తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య

చందానగర్: నల్లగండ్ల హుడా లే ఔట్‌లో నిర్మానుష ప్రదేశంలో ఓ వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. సీఐ తిరుపతిరావు కథనం మేరకు గోపన్‌పల్లికి చెందిన జగదీష్ (43) నల్లగండ్ల అపర్ణ గ్రాండ్ అపార్ట్‌మెంట్‌లో లాండ్రీ పనిచేస్తూ జీవనం సాగించేవాడు. శనివారం ఉదయం నుంచి అతను కనిపించడం లేదు. ఆదివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించగా అతని ముఖం, మెడ పై గాయాలున్నాయి. స్థానికులను విచారించగా గోపన్‌పల్లికి చెందిన జగదీష్‌గా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చనిపోతానంటూ లేఖ రాసి..

యువతి అదృశ్యం

బంజారాహిల్స్: 'జీవితంపై విరక్తి చెందాను.. బతకాలని లేదు.. చావడానికే వెళ్తున్నాను'... అంటూ ఓ యువతి లేఖరాసి అదృశ్యమైన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు..బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని వ్యాపారి రాజు కుమార్తె శ్రీలత(23) పీజీ పూర్తి చేసింది. ఆదివారం ఉదయం స్నేహితు రాలి ఇంటికి వెళ్తున్నట్లు చెప్పి వెళ్లిన ఆమె తిరిగిరాలేదు. తల్లిదండ్రులు ఆమె గదిలో గాలించగా అద్దం కింద ఓ లేఖ కనిపించింది. అందులో తాను జీవితంపై విరక్తి చెందానని చనిపోవడానికే వెళుతున్నట్లు ఉండటంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్నేహితుడి ఇంటికే కన్నం

రూ. 5 లక్షలు చోరీ • నిందితుడి అరెస్టు

చిక్కడపల్లి: స్నేహితుడి ఇంట్లోనే డబ్బులు దొంగిలించిన వ్యక్తిని చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అతడి నుంచి రూ. 5లక్షలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అశోక్‌నగర్ స్ట్రీట్ నంబర్ 8కు చెందిన శరత్ కుమార్ శర్మ పౌరోహిత్యం చేసుకునేవాడు. అదివారం అతను నాగోల్‌లో ఉంటున్న తమ్ముడి ఇంటికి వెళ్లాడు. సాయంత్రం తిరిగి వచ్చేసరనికి ఇంట్లో ఉన్న రూ.5 లక్షల నగదు కనిపించకపోవడంతో చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు మెహెదీపట్నంలో ఉంటున్న అతడి స్నేహితుడు నాగసాయిశర్మపై అనుమానంతో అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు. అతడి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

గిఫ్ట్ పేరుతో మోసం

బంజారాహిల్స్: లక్కీడ్రాలో గిఫ్ట్ వచ్చిందని నమ్మించి మీటింగ్‌కు పిలిచి తన వద్ద ఉన్న డబ్బులు లాక్కోవడమేకాకుండా ప్లాట్ విక్రయిస్తానని మభ్య పెట్టి మోసం చేశారని ఓ వ్యక్తి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎల్‌ఎన్‌నగర్‌కు చెందిన సాయికుమార్ మాదాపూర్‌లోని కార్వీ కంప్యూటర్స్ సంస్థలో సేల్స్ ఎగ్జిక్యూటీవ్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల అతడికి కంట్రీక్లబ్ హాస్పిటాలిటి, హాలిడేస్ లిమిటెడ్ సంస్థ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. లక్కీడ్రాలో మీకు మ్యారీడ్ కపుల్ గిఫ్ట్ వచ్చిందని దానిని తీసుకునేందుకు భార్యతో కలిసి రావాలని కోరారు. దీంతో అమృతా క్యాజిల్ హోటల్‌కు వెళ్లిన సాయికుమార్ దంపతులను సంస్థ ఉద్యోగులు మాటల్లోకి దింపి నల్లగొండ జిల్లా, తీటేడు గ్రామం సమీపంలో కొత్తగా వేస్తున్న సాగర్ సుందరవన్ ఎక్స్‌టెన్షన్ వెంచర్‌లో ప్లాట్ కొనాలని మాయ మాటలు చెప్పి ఒప్పించారు. తూర్పు ఫేసింగ్ ప్లాట్ ఇస్తామని చెప్పడంతో బాధితుడు డబ్బులు చెల్లించాడు. అయితే తమకు ప్లాట్ ఇవ్వకుండా మోసం చేశారని సాయికుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కంట్రీక్లబ్ ప్రతినిధులు గులాంరసూల్, సంతోష్‌కుమార్‌లపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

‘సమస్యలనే కథలుగా మలచిన భానుమతి’

వివేక్‌నగర్: లేఖిని మహిళా చైతన్య సాహితీ సాంస్కృతిక సంస్థ, శ్రీ త్యాగరాయ గానసభల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కళా సుబ్బారావు కళావేదికలో ప్రముఖ రచయిత్రి గంటా భానుమతి రచించిన ‘అమ్మకో ఉత్తరం’, ‘ఎటుపోతోంది బాల్యం’ కథా సంపుటిల ఆవిష్కరణ జరిగింది. ప్రముఖ కథా రచయిత విహారి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. భానుమతి సమాజంలోని సమస్యలను కథా వస్తువులుగా రెండు సంపుటిలు వెలువరించడం అభినందనీయమన్నారు. రచయిత్రి డా.వాసా ప్రభావతి అధ్యక్షతన జరిగిన ఈ సభలో కళా జనార్దనమూర్తి, సుధామ, ఆచార్య శరత్ జ్యోత్స్నారాణి, తాళ్ళపల్లి మురళీధర్ గౌడ్, రచయిత్రి గంటా భానుమతి ప్రసంగించారు.

డబ్బుల కోసమే..

- పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ సుశీల్ కిడ్నాప్ కేసులో వీడిన మిస్టరీ
- ఏడాది తర్వాత ఆరుగురు నిందితుల అరెస్టు
- కంపెనీకి నష్టాలు రావడంతో కిడ్నాప్ కథకు తెరలేపిన గడ్డి సదానంద్
- స్నేహితుడు సంతోష్‌తో కలిసి పథకం అమలు, ఆరుగురి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ ఉమామహేశ్వర శర్మ

సాక్షి, సిటీబ్యూరో/బోడుప్పల్: ఏడాది క్రితం రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ సుశీల్ కిడ్నాప్ వ్యవహారంలో ఆరుగురు నిందితులను రాచకొండ ఎస్‌వోటీ, మేడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు గడ్డి సదానంద్ అలియాస్ నందు పరారీలో ఉన్నాడు. ఎస్‌వోటీ అదనపు డీసీపీ రఫీక్, మల్కాజ్‌గిరి ఏసీపీ గోనె సందీప్‌రావుతో కలిసి మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వర శర్మ సోమవారం వివరాలు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా, కమన్‌పూర్ మండలం కిష్టంపల్లికి చెందిన గడ్డి సదానంద్ అలియాస్ నందు, రామగిరి వాసి చల్లగోని సంతోష్ చిన్ననాటి స్నేహితులు, ఇద్దరూ కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారు. సదానంద్ జీఆర్‌ఎఓఎఫ్ టెక్నాలజీ పేరుతో బిజినెస్ కన్సల్టెన్సీ కూడా నిర్వహిస్తున్నాడు. ఇందులో నష్టాలు రావడంతో తన సమీప బంధువువైన బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ సుశీల్‌ను కిడ్నాప్ చేయాలని పథకం పన్నాడు. మిత్రుడు సంతోష్‌ను కలిసి తన పథకాన్ని వివరించాడు. అనంతరం తన డ్రైవర్, సంతోష్‌కు వరుసకు సోదరుడైన రాజుకుమార్ అలియాస్ సన్నీకి పథకాన్ని వివరించి అమలు చేయాలని కోరారు. దీంతో అతను బెల్లంపల్లికి చెందిన తన స్నేహితులు రాహుల్, యూనిస్‌ఖాన్, కిరణ్, నరేశ్‌లను హబ్సిగూడలోని సదానంద్ ఇంటికి పిలిపించారు.



స్వాధీనం చేసుకున్న కార్లు



పిస్తోల్, సెల్‌ఫోన్లు

రెక్కీ కోసం అక్కడే మకాం

సుశీల్ కదలికలను ఎప్పటికప్పుడు గమనించేందుకు వీలుగా అతడు ఉంటున్న గదికి సమీపంలోనే కీసర పరిధిలోని ఆర్‌ఎల్ కాలనీలో గదిని అద్దె తీసుకున్నారు. కరీంనగర్ నుంచి స్నేహితుడి కారును అద్దెకు తెప్పించుకున్నారు. ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు మంకీ క్యాప్‌లు, బాటన్ లైట్లు కొనుగోలు చేశారు. 2016 సెప్టెంబర్ నుంచి అతడిపై రెక్కీ నిర్వహించారు. 2016, డిసెంబర్ 14న సుశీల్ స్కూల్ నుంచి కారులో బయలుదేరగానే యూనిస్‌ఖాన్ సంతోష్‌కు సమాచారం అందించాడు. రాహుల్, కిరణ్, నరేశ్‌లతో ఉన్న సంతోష్ పోలీసుగా బ్యాటన్ చూపిస్తూ కారు ఆపాడు. పై అధికారులు పిలుస్తున్నారంటూ సుశీల్ తీసుకెళ్లారు. అక్కడే ఆపి ఉన్న ఇండికా కారులో ఎక్కించుకుని మెడపై పిస్తోల్ పెట్టి బెదిరించి ఆర్‌ఎల్‌ఎన్ కాలనీలోని తమ గదిలోనే బంధించారు. అనంతరం రూ.కోటి ఇవ్వాలంటూ బెదిరించగా, డీ మానిటైజేషన్ నేపథ్యంలో కొంత గడువుకావాలని కోరాడు. ఇందుకు సమ్మతించిన కిడ్నాపర్లు ఈ విషయం పోలీసులకు చెబితే అంతమొందిస్తామని బెదిరించారు. అతడి వద్ద ఉన్న వస్తువులు లాక్కుని వారంలోగా డబ్బులు చెల్లించాలని సూచించారు. అయితే అప్పటికే సుశీల్ తండ్రి రాజమౌళి మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడం, మీడియాలో వార్తలు రావడంతో అప్రమత్తమైన కిడ్నాపర్లు సుశీల్ నుంచి తన తండ్రికి తెలియకుండా డబ్బులు సమకూరుస్తానని హామీ తీసుకుని డిసెంబర్ 16న శామీర్‌పేటలోని కొల్తూరు గ్రామం వద్ద వదిలిపెట్టారు. ఆ తర్వాత కిడ్నాపర్లు వివిధ మొబైల్ నంబర్ల నుంచి ఫోన్ చేస్తున్నా సుశీల్ స్పందించకపోవడంతో అతడికి గుణపాఠం చెప్పాలన్న ఉద్దేశంతో అతడి కారును దొంగలించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు గతేడాది జనవరి 31న అతడి వోక్స్‌వ్యాగన్ కారును ఎత్తుకెళ్లారు. దీనిపై ఓయూ ఠాణాలో కేసు నమోదైంది. అనంతరం కారు నంబర్ ప్లేట్ మార్చి బెంగళూరు ఎయిర్‌పోర్టులో పార్క్ చేశారు. అనంతరం బెంగళూరుకు వెళ్లిన నందు సంతోష్‌ను కలిసి, అక్కడి నుంచి కారు తీసుకొని తన భార్య శిరీష ఉంటున్న అపార్ట్‌మెంట్‌కు వెళ్లాడు. కారు విషయాన్ని ఎవరికీ చెప్పవద్దంటూ తోటి కిడ్నాపర్లను హెచ్చరించడంతో పాటు వారి ఖర్చులకు డబ్బులు ఇచ్చాడు. అయితే కిడ్నాప్‌కు సంబంధించిన డబ్బులు ఇవ్వాలంటూ సంతోష్ నందూపై ఒత్తిడి తేవడంతో సదరు కారును విక్రయించి వచ్చిన డబ్బులు అందరూ సమంగా తీసుకోవాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే నంబర్ ప్లేట్లు మార్చుతూ ఔటర్ రింగ్ రోడ్డుపై తిరుగుతున్న వోక్స్‌వ్యాగన్‌పై సమాచారం అందుకున్న పోలీసులు రెండు కార్లలో ఉన్న ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. సంతోష్ నుంచి ఒక పిస్తోల్,. ఆరు లైవ్ రౌండ్ల స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడైన సదానంద్ పరారయ్యాడు. అయితే పోలీసుల విచారణలో సదరు పిస్తోల్ సదానంద్‌కు చెందినదిగా గుర్తించారు. నకిలీ, ఫోర్జరీ చేసిన డాక్యుమెంట్లతో రాజుకుమబార్ పేరున సదానంద్ యాక్సిస్ బ్యాంక్‌లో రూ.పది లక్షల రుణం తీసుకున్నాడు. భార్య సన్నతో కలిసి జీఆర్‌ఎఫ్ టెక్నాలజీ నిర్వహిస్తున్న సదానంద్ ఉద్యోగుల పేర్ల మీద జీతాలు తీసుకోవడమే కాకుండా నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి బ్యాంక్‌ల నుంచి లక్షల్లో రుణం తీసుకున్నట్లు గుర్తించారు. హబ్సిగూడలోని అతడి ఇంట్లో పిస్తోల్, బంగారు గొలుసు, రెండు కార్లు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నందూ, అతని భార్యలు సన్నా, శిరీష పరారీలో ఉన్నారు.

‘నిషా’చర సేవలో..

- డిసెంబర్ 31న మందుబాబుల కోసం ఉచిత క్యాబ్ సర్వీస్‌లు
- 300 కార్లతో సుమారు 1200 మందికి పైగా గమ్యస్థానాలకు.
- నాలుగేళ్లుగా తెలంగాణ ఫోర్ వీలర్స్ అసోసియేషన్ సేవలు

“నేను బస్‌స్టాప్‌లో నిలబడ్డా.. బార్‌కు కారులో తీసుకెళ్తారా? మందు ఫుల్‌గా తాగా.. మీ కారులో నన్నొక్కడినే మా ఊరికి తీసుకెళ్తారా? కిక్ వచ్చేలా తాగా.. మా ఇంటి దగ్గర డ్రాప్ చేస్తారా? ఇదీ డిసెంబర్ 31 అర్ధరాత్రి మందుబాబులు సహాయం కోరిన తీరు.. అయినా విసుక్కోకుండా తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ మందుబాబులను గమ్యస్థానాలకు చేర్చుతోంది. ఇలా నాలుగేళ్లుగా నిషాచరుల సేవలో తరిస్తుండడం విశేషం. ప్రతి డిసెంబర్ 31న అర్ధరాత్రి ఉచితంగా క్యాబ్ సేవలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.”

– అంబర్‌పేట

ఇదే తరహాలో ఈ ఏడాది కూడా అసోసియేషన్ ఆద్వర్యంలో మందుబాబులను ప్రమాదాల నుంచి తప్పించేందుకు ఉచిత సేవలందిస్తామని ‘హమ్ ఆప్‌కే సాథ్ హై’ అంటూ మీడియాలో ప్రకటించింది. ఈ అవకాశాన్ని మందుబాబులు పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నారు. గత డిసెంబర్ 31వ తేదీ రాత్రి 9:15 నిమిషాలకే మందుబాబులు ఫుల్‌గా మందేసి క్యాబ్ కావాలంటూ ఫోన్లు చేయడం మొదలుపెట్టారు. తెల్లవారుజామున 3:55 గంటల వరకు 2165 ఫోన్లు అందినట్లు నిర్వాహకులు తెలిపారు.

స్ఫూర్తిదాయక సేవ

డిసెంబర్ 31 వచ్చిందంటే అదో హుషారు. పీకల్లోతు మద్యం మత్తులో మునగడం.. ఆనక రాష్ డ్రైవ్, అతివేగం. ఏమాత్రం పట్టుతప్పినా ప్రాణాలు హరీ. వీరు చేస్తున్న ప్రమాదాల వల్ల సామాన్యులు సైతం బలవుతున్నారు. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ సామాజిక సేవా స్ఫూర్తితో ఉచితంగా క్యాబ్ సేవలను అందిస్తోంది. డిసెంబర్ 31 రాత్రి అద్దె వాహనాలకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఇతర క్యాబ్ సంస్థలు ఛార్జీలను రెట్టింపు చేస్తుంటాయి. అయితే ఈ అసోసియేషన్ మాత్రం పూర్తిగా ఉచితంగా సేవలు అందిస్తుండడం విశేషం. వీరి సేవలకు పోలీస్‌శాఖ సైతం సలాం అంటోంది. అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సలావుద్దీన్‌తో పాటు ప్రధాన కార్యదర్శి కె.ప్రకాశ్, సభ్యులు సోమేష్, స్వామి, రఘుగౌడ్, శ్రీను,రోహిత్ వక్రాలా, షన్ముఖరావు, వెంకటేశ్వర్లు, సైదులు మూడు బందాలుగా ఏర్పడి తెల్లవారుజామున 4గంటల వరకు ఉచిత సేవలు అందించారు.



విలువైన ప్రాణాలు కాపాడేందుకే..



సంబరాల పేరిట మందుబాబులు హద్దులు మీరి మద్యం సేవించి చేసే హడావిడి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతోంది. ఒక్క ప్రమాదంతో ఎంతోమంది ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు స్వయంగా చూశాం. అనేక సంఘటనలు దృష్టిలో ఉంచుకొని గత నాలుగేళ్లుగా డిసెంబర్ 31 రాత్రి ఉచితంగా క్యాబ్‌సేవలు అందిస్తున్నాం. సుమారుగా 300 క్యాబ్‌లతో దాదాపు 1200 మంది మందుబాబులను వారి గమ్యస్థానాలకు చేర్చడం మాకు సంతప్తినిచ్చింది. మహిళలు సైతం మా సేవలను వినియోగించుకున్నారు.

– షేక్ సలావుద్దీన్, తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి దుర్మరణం



సయ్యద్ రియాజ్ మృతదేహం

ఖైరతాబాద్: ఆర్టీసీ బస్సు ఢీ కొని స్విగ్గీ ఫుడ్ సప్లయ్ ఉద్యోగి మృతిచెందిన సంఘటన సోమవారం సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మెదక్‌కు చెందిన సయ్యద్ రియాజ్(20) నగరంలోని ఓ హాస్టల్‌లో ఉంటూ రెండు రోజుల క్రితమే స్విగ్గీ ఫుడ్ డెలివరీ బాయ్‌గా ఉద్యోగంలో చేరాడు. సోమవారం సాయంత్రం అతను లక్డీకాపూల్ నిరంకారి భవన్ ఎదురుగా బైక్‌పై వెళుతుండగా ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. రియాజ్‌ను లక్డీకాపూల్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్ | మంగళవారం | జనవరి | 2 | 2018
సాక్షి



డాక్టర్ చిట్టి

ఇనుముతో ఒక వైద్యం అందెనే!

- కత్తి గాటు ఉండదు.. రక్తం చుక్క కనిపించదు
- వైద్యరంగంలో ఆధునిక సాంకేతిక విప్లవం
- రోబోటిక్ చికిత్సలకు పెరుగుతున్న ప్రాధాన్యం
- నగరంలో ఇప్పటివరకు వెయ్యికిపైగా ఆపరేషన్లు
- రోగులకు అన్నివిధాలా మేలంటున్న వైద్యులు





మానవుడు తన అద్భుత మేధస్సుతో మరమనిషిని సృష్టిస్తే.. ఆ మరమనిషే తిరిగి మానవుడికి ప్రాణం పోసే స్థాయికి చేరాడు. ఆధునిక వైద్యరంగానికి ఆద్యుడిగా నిలుస్తున్నాడు. రజనీకాంత్ 'రోబో' సినిమాలోని చిట్టి తరహాలో అబ్బురపరుస్తున్నాడు. ఆపరేషన్ థియేటర్‌లో రోగికి కత్తి గాటు పడకుండా.. నెత్తుటి చుక్క రాకుండా శస్త్ర చికిత్సలో ఉపయోగపడే స్థాయికి చేరుకున్నాడీ మరమనిషి. నగరంలో ఇప్పటివరకు రోబోల సహాయంతో వెయ్యికిపైగా సర్జరీలు విజయవంతంగా పూర్తయ్యాయంటే.. వీటి ప్రాధాన్యం ఎంతగా పెరిగిందో అవగతమవుతోంది.

– సాక్షి, సిటీబ్యూరో

కత్తెరతో పనిలేదు. సూది మొన మోపినంత గాటు కూడా ఉండదు. ఒక్క రక్తపు చుక్క కనిపించదు. క్లిష్టమైన ఆపరేషన్ సైతం కేవలం అరగంటలో ఫినిష్. మరో ఐదారు గంటల్లో పేషెంట్ డిశ్చార్జి కావచ్చు. ఇది మాయా కాదు.. మంత్రం కాదు. అంతా రోబో మహత్యం! ఇదేదో పాశ్చాత్య దేశాలకు సంబంధించిన సంగతి కానే కాదు. మన హైదరాబాద్ నగరం నడిబొడ్డున జరుగుతున్న ఆధునిక చికిత్స! దేశరాజధాని ఢిల్లీ సహా, ముంబై, బెం గళూర్‌లో మరమనుషుల వాడకం చాలా కాలంగా ఉన్నప్పటికీ.. నగరంలో ఈ సర్జరీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

ఈఆర్‌పీ7 వైర్‌లెస్ రోబో..

'ఈఆర్‌పీ7 వైర్‌లెస్ ఇంటర్నెట్ రోబోటిక్' మెషిన్ ఆస్పత్రిలోని కంట్రోల్ రూమ్ ఫిజీషియన్ నియంత్రణలో పని చేస్తుంది. పక్షవాతంతో బాధపడుతున్న వారికి అత్యవసర పరిస్థితుల్లో ఇతర నిష్ణాతుల నుంచి వైద్య సలహాలు తీసుకునేందుకు వీలుగా ఆయా ప్రాంతాల్లోని నిపుణుల పర్సనల్ ఐప్యాడ్‌కు కూడా అనుసంధానిస్తారు. సమయానికి వైద్యుడు ఆస్పత్రిలో లేకున్నా, వేరే చోట ఉన్న వెద్యుడు తనవద్ద ఉన్న రిమోట్ సహాయంతో నేరుగా థియేటర్‌లో ఉన్న రోబోను ఆపరేట్ చేసే విధంగా దీన్ని రూపొందించారు. స్ట్రోక్‌కు గురైన బాధితుని తాలూకు ఫొటోలు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వ్యాధికి కారణాలను సంబంధిత వైద్య నిపుణుడే స్వయంగా రోగితో మాట్లాడి తెలుసుకునే వీలుంది. అంతేకాకుండా రోగికి తక్షణ సహాయంగా అందించాల్సిన చికిత్స, వ్యాధి నిర్ధరణకు చేయాల్సిన పరీక్షలు, రిపోర్టుల పరిశీలన, ఇవ్వాల్సిన మందులు, ఇతర అంశాలను థియేటర్‌లోని వైద్య సిబ్బందికి సూచిస్తారు. నిపుణుడి సూచన మేరకు సంబంధిత వైద్యులు చికిత్స నిర్వహిస్తారు.

ఫ్లెక్సిబుల్ ఎండోస్కోపిక్ రోబో..



ఎండోస్కోపీలో ఇన్నాళ్లూ కోత ద్వారానే చికిత్స చేసేవారు. ఫ్లెక్సిబుల్ ఎండోస్కోపీ రోబోటిక్ సర్జరీల్లో అలా ఉండదు. ముందు నోట్లోకి ఓ పైపును పంపిస్తారు. అనంతరం రోబో యంత్రానికి అమర్చి ఉండే ఓ చిన్నపాటి వైరును, మొనదేలిన రోబోటిక్ పరికరాన్ని (6మిల్లీ మీటర్లు) అమర్చి పైపు ద్వారా కడుపులోకి పంపిస్తారు. దీనికి 3డీ కెమెరా అమర్చి ఉంటుంది. ఇది కడుపులోని చిత్రాలను కంప్యూటర్‌లో చూపిస్తుంది. యంత్రానికి అనుసంధానించిన కంప్యూటర్ పర్యవేక్షణ ద్వారా వైద్యులు కావాల్సిన చోట గడ్డలు లేదా కణితులను తొలగిస్తారు. రోగికి ఎక్కువ నొప్పి ఉండదు. ఎక్కువ రోజులు విశ్రాంతి తీసుకోవాల్సిన అవసరం ఉండదు.



ల్యాప్రోస్కోపిక్ రోబో

ల్యాప్రోస్కోపిక్ చికిత్సల గురించి వినే ఉంటాం. శరీరంపై అతి తక్కువ గాయంతో నిర్వహించే ఆపరేషన్‌లు ఇవి. అయితే అన్ని రకాల ఆపరేషన్లు వీటితో చేయలేం. శరీరం లోపలి అవయవాల పొందిక కొన్ని సందర్భాల్లో అడ్డంకిగా మారుతుంది. ఈ ఇబ్బందిని సైతం అధిగమించేందుకు కార్నెగిమెలన్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు తయారు చేసిన రోబోట్ 'కార్డియే ఆర్మ్'. కేవలం ఒక సెంటిమీటర్ పొడవుండే ఈ రోబో పాములా మెలికలు తిరుగుతూ అవయవాల అడ్డంకులను దాటుకుని లక్ష్యాన్ని చేరుతుంది. ముందువైపున్న కెమెరా ద్వారా వైద్యుడు అవసరమైన చోటికి తరలించి ఆపరేషన్ నిర్వహిస్తాడు. ఫలితంగా గుండె చికిత్స నుంచి వేగంగా కోలుకోవచ్చు.

రోబోటిక్ సర్జరీతో లాభాలు..

- శరీరంపై తక్కువ సైజు కోత. ఆపరేషన్‌లో రిస్క్ తక్కువ.
- ఇన్‌ఫెక్షన్‌కు తావులేదు.
- రోబోను కేవలం ఓ పరికరంగా మాత్రమే వాడుకుంటారు.
- బ్లడ్‌లాస్‌తో పాటు నొప్పి తక్కువగా ఉంటుంది.
- సర్జరీ సమయంలో బ్లడ్ ఎక్కించాల్సిన అవసరం లేదు.
- ఆపరేషన్ చేసిన 24 గంటల్లోనే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేస్తారు.
- గాయం త్వరగా మానుతుంది. ఆఫీసుకు సెలవు పెట్టాల్సిన పని లేదు.
- సాధారణ చికిత్సలతో పోలిస్తే హాస్పిటల్ ఖర్చు కూడా తక్కువ.
- ఇందులోని త్రీడీ పరికరం వివిధ భాగాల లోపల ఏర్పడిన గడ్డలను గుర్తిస్తుంది.
- ఓపెన్ సర్జరీలో చేరుకోని ప్రదేశాలను కూడా రోబో చేతులు చేరుకుంటాయి.
- చికిత్స సులభంగా చేయడానికి ఇది ఉపయోగపడుతుంది.

అపోహలు..

- డాక్టర్ లేకుండా రోబో ఒక్కటే ఆపరేషన్ చేస్తుంది.
- సాధారణ చికిత్సతో పోలిస్తే రోబోకు ఖర్చు ఎక్కువ.
- రోబో హృదయం లేనిది. రోగుల బాధలు దీనికి పట్టవు.

విప్లవాత్మక మార్పులు..

ఒకప్పుడు గుండె నొప్పి, కేన్సర్, మూత్రపిండాలకు చికిత్స చేయాలంటే శరీరంపై పెద్దకోత పెట్టాల్సి వచ్చేది. చికిత్స సమయంలో వైద్యుడి చేతులు ఆయా బాగాలకు చేరుకోవాలంటే అడ్డుగా ఉన్న ఎముకల్ని సైతం తొలగించాల్సి వచ్చేది. ఈ తరహా విధానంతో అధిక రక్తస్రావం, భరించలేని నొప్పి, ఇన్‌ఫెక్షన్ తదితర సమస్యలు తలెత్తేవి. ప్రస్తుతం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం బాగా వృద్ధి చెందింది. ఫ్లెక్సిబుల్ ఎండోస్కోపిక్, ల్యాప్రోస్కోపిక్ రోబోలు అందుబాటులోకి వచ్చాయి. కంప్యూటర్ కన్సోల్ ద్వారా వైద్యులు రోబో చేతులను వాడుతూ, వాటికి మార్గనిర్దేశం చేస్తారు. వైద్యుడు చికిత్సల్లో వీటి చేతులను కేవలం సహాయంగా మాత్రమే ఉపయోగించుకుంటాడు. వీటి సహాయంతో గుండె, రాడికల్ ప్రొస్టెక్టమీ, రాడికల్ సిస్టెక్టమీ, పైలోప్లాస్టీ, పార్శికనెఫ్రెక్టమీ, యురేటర్ రెంప్లనేషన్, యూరీనరీ ఫిస్టులే, అడ్రెనలెక్టమీ కిడ్నీ, యూరీనరీ బ్లాడర్, గైనిక్ కేన్సర్ తదితర చికిత్సలు చేస్తున్నారు. ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఏఐజీ)వైద్యులు ఫ్లెక్సీ బుల్ ఎండోస్కోపీ రోబో సహాయంతో ప్రపంచంలోనే తొలిసారిగా జీర్ణాశయంలోని అల్సర్, కేన్సర్ గడ్డలను తొలగించగా, కృష్ణా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (కిమ్స్) వైద్యులు 'రోబోటిక్' దేశంలోనే తొలిసారిగా కోలోరెక్టల్ సర్జరీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ 800కిపైగా చికిత్సలు చేశారు. అపోలో ఆస్పత్రి వైద్యులు 'ఈఆర్‌పీ7 వైర్‌లెస్ ఇంటర్నెట్ రోబోటిక్' సహాయంతో పక్షవాతం రోగులకు వైద్యసేవలు అందిస్తున్నారు. ఈ ఆస్పత్రిలో ఇప్పటి వరకు 100కు పైగా రోబోటిక్ సర్జరీలు చేశారు. ఇక యశోద ఆస్పత్రి వైద్యులు రోబో సహాయంతో ఇటీవల ముగ్గురు బాధితులకు కిడ్నీ మార్పిడి చికిత్సలు చేయడం విశేషం.

రోబో సహాయంతో...

ప్రపంచవ్యాప్తంగా సుమారు వెయ్యి ఆస్పత్రుల్లో రోబోటిక్స్‌ను వాడుతున్నారు. దేశంలో ఇప్పుడిప్పుడే వీటి ప్రాముఖ్యత పెరుగుతోంది. రోబో ఒక్కటే రోగికి ఆపరేషన్ చేయదు. వైద్యులు చేసే చికిత్సలో రోబో చేతుల్ని ఒక పరికరంగా మాత్రమే వాడుకుంటారు. ఇప్పటి వరకు నేనొక్కడినే 700కుపైగా సర్జరీలు చేశాను.

– డాక్టర్ జి.జగదీశ్వర్‌గౌడ్, రోబోటిక్ చికిత్సల నిపుణులు



క్యాయిష్.. కైట్

సంక్రాంతిని పురస్కరించుకొని తాజ్‌కృష్ణా హోటల్‌లో క్యాయిష్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అమీర్‌పేట్‌లోని గ్రీన్‌పార్క్ మ్యారీగోల్డ్ హోటల్‌లో సోమవారం కర్టన్‌రైజర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్స్ సందడి చేశారు. న్యూ కలెక్షన్స్ ప్రదర్శించి హొయలొలికించారు. ఫ్యాషన్ షో ద్వారా సమకూరిన ఆదాయాన్ని పేద విద్యార్థుల చదువుకు వినియోగిస్తామని నిర్వాహకులు అర్చన, దాల్మియా, సునీతా బన్సాల్, నమితా కనోడియా, వనితా కనోడియా తెలిపారు. – అమీర్‌పేట్



వెల్‌కమ్ 2018



నెక్లెస్‌రోడ్‌లో..



చార్మినార్ దగ్గర..



సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి

నయాసాల్ జోష్‌లో సిటీ చిందేసింది.. సంబరం అంబరమంటింది. సిటీజనులు న్యూఇయర్‌కు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం నగరంలోని పర్యాటక ప్రాంతాలు సందర్శకులతో కిటకిటలాడాయి. ఎన్టీఆర్ గార్డెన్, నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్, చార్మినార్, శిల్పారామం, గోల్కొండ కోటలో సందర్శకులు సందడి చేశారు.

– సాక్షి, సిటీబ్యూరో



లుంబినీ పార్క్‌లో..



ఐమ్యాక్స్ దగ్గర..



గోల్కొండ కోటలో..





ఎన్టీఆర్ గార్డెన్‌లో..



శిల్పారామంలో సందర్శకుల సందడి..



నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.


పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఇక రోడ్లు తళ తళ

పటిష్టంగా రోడ్ల నిర్మాణం, మరమ్మతులు ● పాత పద్ధతులకు స్వస్తి



సాక్షి, సిటీబ్యూరో: విశ్వనగరంగా ఎదిగేందుకు చేస్తున్న కృషిలో భాగంగా హైదరాబాద్ ఎన్నో అంశాల్లో ముందుంటున్నప్పటికీ, జాతీయస్థాయిలో అవార్డులు పొందుతున్నప్పటికీ, రహదారుల అధ్వాన్న స్థితిమాత్రం మారడం లేదు. గత నవంబర్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా పర్యటనను పురస్కరించుకొని కొన్ని మార్గాల్లో మాత్రం రహదారుల్ని తీర్చిదిద్దారు. అన్ని ప్రాంతాల వారూ తమకలాంటి రోడ్లు ఎందుకువేయరని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇకపై చేపట్టబోయే రోడ్ల మరమ్మతులు, నిర్మాణాలు పకడ్బందీగా చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్ణయించారు. పైపై ప్యాచ్ వర్క్‌లు కాకుండా రోడ్లు పటిష్టంగా ఉండేందుకు వీలైనన్ని మార్గాల్లో మిల్లింగ్ ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించారు. మిల్లింగ్ వల్ల కూడా ప్రయోజనం ఉండని పక్షంలో కొత్తగా బీటీ లేదా సీసీ వేయాలని భావించారు. తొలుత బస్సులు తిరిగే ప్రధాన రహదారుల్లో ఈ పనులు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ పనుల్ని సైతం వర్షాకాలం రాకముందే, వేసవిలో మే నెలాఖరులోగా పూర్తిచేయాలని భావిస్తున్నారు. ఇలా దాదాపు 2400 లేన్ కి.మీ.ల మేర పనులు చేయాల్సి ఉంటుందని, అందుకు దాదాపు రూ. 720 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేశారు. మొదటి విడతగా రూ. 375 కోట్లు మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ప్రభుత్వ ఆమోదం లభించగానే టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించనున్నారు.

రోడ్ల కోసం టాస్క్‌ఫోర్స్..

నగరంలో రహదారులకు సంబంధించి తగు నిర్ణయాలు తీసుకునేందుకు మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్ నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో వివిధ విభాగాల ఉన్నతాధికారులు సభ్యులుగా ఉన్నారు. హైదరాబాద్ రోడ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్(హెచ్ఆర్‌డీసీ)జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ పరిధిలోని దాదాపు 300 కి.మీ.ల రోడ్లు నిర్మించనుంది. అవిపోను మిగతా ప్రధాన రహదారులను జీహెచ్ఎంసీ తీర్చిదిద్దనుంది. అందులో భాగంగా ఈ పనులకు సిద్ధమయ్యారు. జీహెచ్ఎంసీ రోడ్ల మరమ్మతులకే ఏటా దాదాపు రూ.300 కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ, ప్రయోజనం లేకపోవడంతో ఈ కొత్త ప్రణాళిక రూపొందించారు.

నిర్ణీత వ్యవధుల్లో మరమ్మతులకు యోచన..

రహదారులు పూర్తిగా దెబ్బతినకముందే నిర్ణీత వ్యవధుల్లో ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తే దీర్ఘకాలంపాటు మన్నికగా ఉంటాయని భావించారు. అందుకుగాను ఏటా దాదాపు రూ. 500 కోట్ల వంతున ఐదేళ్లపాటు రూ.2500 కోట్లు ఖర్చు చేస్తే అన్నిరోడ్లూ బాగవుతాయని అంచనా వేసి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో తాజా ప్రణాళిక రూపొందించారు. ఇందుకుగాను బీటీ రోడ్లకు లేన్ కి.మీ.కు దాదాపు రూ.35 లక్షలు, సీసీ రోడ్లకు దాదాపు రూ.42 లక్షలు ఖర్చు కాగలదని అంచనా. పనులు చేసే కాంట్రాక్టర్లే రెండు సంవత్సరాల్లోగా రోడ్లు దెబ్బతింటే, తిరిగి మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. మరోవైపు, రోడ్ల స్థితిగతుల్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ఇటీవల ఔట్‌సోర్సింగ్‌పై నియమించిన ఏఈల సేవల్ని వినియోగించుకోనున్నారు.

మిల్లింగ్ ప్రక్రియ..

ప్రస్తుతం దెబ్బతిన్న రోడ్లకు పైపై ప్యాచ్‌వర్క్స్ చేస్తుండటంతో మాణ్నాళ్లకే అవి పాడైపోతున్నాయి. అలా కాకుండా దెబ్బతిన్న ప్రాంతంతో పాటు రెండు వైపులా మరికొంత దూరం వరకు రోడ్డుపై పొరల్ని పూర్తిగా తొలగిస్తారు. ఆ తర్వాత తొలుత పెద్దసైజు (40 మి.మీ.)కంకరతో నింపుతారు. బీటీ మిక్స్ కలుపుతారు. దానిపైన మరో పొరగా తక్కువ మందం కంకర, బీటీమిక్స్‌తో వేస్తారు. తద్వారా రోడ్డు పటిష్టంగా దీర్ఘకాలం మన్నుతుందని ఇంజినీర్లు చెబుతున్నారు.

గ్రేటర్‌లో రహదారులిలా..

మొత్తం రోడ్లు	:	9103 కి.మీ.
బీటీ రోడ్లు	:	4173 కి.మీ.
సీసీ రోడ్లు	:	3932 కి.మీ.
మట్టి రోడ్లు	:	857 కి.మీ.
మెటల్ రోడ్లు	:	82 కి.మీ.
ఎస్ఎస్ ఫ్లోరింగ్	:	60 కి.మీ.

మూడేళ్లుగా రోడ్ల మరమ్మతులు, రీకార్పెటింగ్ కోసం చేసిన ఖర్చు...

సంవత్సరం	పనులు	ఖర్చు (రూ. కోట్లలో)
2015-16	14485	1520.18
2016-17	10197	938.92
2017-18	4862	1284.43 (ఇప్పటి వరకు)



☛ ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు సందర్భంగా 40 రోడ్ల పనులకు రూ. 26.98 కోట్లు ఖర్చు చేశారు.

ఆరంభం 'హ్యాపీ'

సాక్షి, సిటీబ్యూరో: నగర పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు, విధించిన ఆంక్షలు ఫలితాలనిచ్చాయి. కొత్త సంవత్సర స్వాగత వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా మొత్తమ్మీద ఒక్క ప్రమాదం కూడా నమోదు కాకుండా జీరో యాక్సిడెంట్ నైట్‌గా చేయగలిగారు. హైదరాబాద్ పోలీసులతో పాటు అదనపు బలగాలూ ఆదివారం రాత్రంతా విధుల్లోనే ఉన్నాయి. నగరంలోని కీలక ప్రాంతాలతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్‌ల్లోనూ నిరంతరం ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించారు. వేడుకలు నిర్వహించే, జరుపుకునే వారు సైతం ఇతరులకు ఇబ్బందులు కలుగజేయకుండా చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ విభాగం అధికారులు మద్యం తాగి వాహనాలు నడపడం, దురుసుగా డ్రైవింగ్ చేయడం, మితిమీరిన వేగం, పరిమితికి మించి వాహనాలపై ప్రయాణించడం తదితర ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించారు. మొత్తమ్మీద 1683 కేసులు నమోదు చేశారు. గతంలో జరిగిన ప్రమాదాలు, ఘటనల్ని దృష్టిలో పెట్టుకున్న పోలీసులు ముందు జాగ్రత్త నగరంలోని అన్ని ఫ్లైఓవర్లను బంద్ చేశారు. ప్రత్యామ్నాయ మార్గం లేని కారణంగా బేగంపేట, డబీర్‌పుర వంటి కొన్ని ఫ్లైఓవర్‌కు మాత్రమే మినహాయింపునిచ్చారు. నెక్లెస్‌రోడ్, ఎన్టీఆర్ మార్గ్‌లతో పాటు హుస్సేన్‌సాగర్ చుట్టుపక్కన వాహనాలు అనుమతించలేదు. పీవీ నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్ వేలోనూ కొన్ని ఆంక్షలు కొనసాగాయి. కమిషనరేట్‌లోని ప్రధాన రహదారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేసిన అధికారులు వాహనచోదకుల వేగాన్ని నియంత్రించారు. పోలీసులు, ట్రాఫిక్ విభాగం అధికారులు తీసుకున్న చర్యల ఫలితంగా డిసెంబర్ 31 ప్రశాంతంగా పూర్తయింది. ఆదివారం తెల్లవారుజాము 2 గంటల తరవాత ఫ్లైఓవర్లు, 3 గంటలకు ట్యాంక్‌బండ్, 5 గంటలకు నెక్లెస్ రోడ్ల్లో సాధారణ ట్రాఫిక్‌ను అనుమతించారు.

బీఏసీ కౌంట్ 500 పాయింట్లు...

బంజారాహిల్స్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అతిగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకునేందుకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు పంజగుట్ట ఏసీపీ కోటేశ్వరరావు నేతృత్వంలో ఆదివారం రాత్రి 10 గంటల నుంచి సోమవారం తెల్లవారుజామున 3 గంటల వరకు వివిధ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన తనిఖీల్లో 44 కేసులు నమోదయ్యాయి.



ఆదివారం అర్ధరాత్రి నెక్లెస్ రోడ్డులో కోలాహలం

ఇందులో 33 ద్విచక్ర వాహనాలు, 14 కార్లు ఉన్నాయి. ఇక జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన తనిఖీల్లో 43 మంది పట్టుబడ్డారు. ఇందులో 27 కార్లు, 16 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా మియాపూర్‌కు చెందిన కార్తికేయ వర్మ అనే ఉద్యోగి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో బీఏసీ(బ్లడ్ ఆల్కహాల్ కంటెంట్) 500 పాయింట్లు దాటడం విశేషం. ఈ రోజు జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇదే అత్యధిక నమోదని జూబ్లీహిల్స్ ట్రాఫిక్ సీఐ బల్వంతయ్య తెలిపారు. పట్టుబడ్డ కార్లను సీజ్ చేసి బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరందరిని కౌన్సెలింగ్‌కు పంపించిన అనంతరం న్యాయస్థానంలో హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు.

సైబరాబాద్, రాచకొండ పరిధిలో...

సైబరాబాద్, రాచకొండ పోలీసులు చేపట్టిన డ్రంకన్ డ్రైవ్‌లో 816 మంది పట్టుబడ్డారు. సైబరాబాద్‌లో 582 కేసులు, రాచకొండలో 234 కేసులు నమోదయ్యాయి. సైబరాబాద్‌లో ఠాణాల వారీగా అత్యధికంగా కూకట్‌పల్లిలో 116 కేసులు, ఆ తర్వాత స్థానంలో రాజేంద్రనగర్ 103 కేసులు నమోదయ్యాయి. ఆర్‌జీఐఏ ఠాణా పరిధిలో ట్రైడెంట్ హాస్పిటల్ వద్ద నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో ఫోర్చ్యూనర్ కారు డ్రైవర్ పట్టుబడ్డారు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో 347 బీఏసీ రీడింగ్ నమోదైంది. ఇదే ప్రాంతం వద్ద ట్రాఫిక్ పోలీసులకు చిక్కిన ఓ బైకర్‌కు నిర్వహించిన బ్రీత్ అనలైజర్ పరీక్షలో 316 బీఏసీ రీడింగ్ నమోదైందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. నూతన ఏడాది పార్టీలు, ఈవెంట్లు ఎక్కువగా జరిగిన మాదాపూర్‌లో 80 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఇక రాచకొండలో అత్యధికంగా ఉప్పల్‌లో 52 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.

వేర్వేరు ప్రమాదాల్లో.....

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఘట్‌కేసర్, కీసర ఠాణా పరిధుల్లో ఇద్దరు చనిపోగా, చౌటుప్పల్‌లో మరొకరు మృతి చెందారు. కీసర ఠాణా పరిధిలోని అంకిరెడ్డిపల్లి నుంచి న్యూఈయర్ వేడుకల్లో పాల్గొని కీసరకు రాత్రి 12.00 గంటల తర్వాత బైకుపై బయలుదేరిన కూలీ వల్లపురాజు(25) మార్గమధ్యలోని పెద్దమ్మ చెరువు సమీపంలో అదుపు తప్పిన వేగంతో చెట్టును ఢీకొట్టి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అలాగే ఘట్‌కేసర్ ఠాణా పరిధిలో చౌదరిగూడలోని సిద్దార్థ ఐటీఐ కళాశాలలో చదువుకుంటున్న సాయిచరణ్, స్నేహితులు గ్యార ఉదయ్, బావ సహదేవ్‌తో కలిసి ప్రతాపసింగారం గ్రామానికి వెళుతుండగా నల్లనర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో బైకు అదుపుతప్పి ప్రమాదానికి గురవడంతో సాయిచరణ్(19) మృతిచెందాడు.



ఐమ్యాక్స్ వద్ద పోలీసుల బందోబస్తు



అర్ధరాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్..

సాక్షి 24|7
మేడ్చల్ జిల్లా
మంగళవారం । జనవరి । 2 । 2018
14



సీఎంను కలిసిన కలెక్టర్



సాక్షి, మేడ్చల్‌జిల్లా: ముఖ్యమంత్రి కేసీఆ ర్‌ను ప్రగతి భవన్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లా ఇంచార్జ్ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌ప ర్సన్ సునీత మహేందర్‌రెడ్డిని కూడా కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు.

‘వేడుకల’కు వెళ్లొచ్చేసరికి

ఇల్లు గుల్ల

36 తులాల బంగారం, నగదు చోరీ

రాజేంద్రనగర్: కుటుంబీకులు ఇంటికి తాళం వేసి న్యూ ఇయర్ వేడుకలకు వెళ్లి వచ్చే సరికి దుండగులు ఇల్లు గుల్ల చేశారు. 36 తులాల బంగారు ఆభరణాలతో పాటు రూ. 3 వేల నగదును అపహరించారు. ఈ సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు.. పుప్పాల గూడ తులీప్‌గార్డెన్ ప్లాట్ నెంబర్ 22లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కేశినేని శివప్రసాద్ తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. ఆది వారం రాత్రి 9 గంటల సమయంలో శివప్ర సాద్ ఇంటికి తాళం వేసి న్యూ ఇయర్ వేడు కలకు కుటుంబీకులతో కలిసి వెళ్లాడు. అనం తరం అర్ధరాత్రి సమయంలో తిరిగి వచ్చి ఇంట్లో నిద్రించారు. ఉదయం లేచి చూడగా బీరువా తెరిచి ఉండడంతో పాటు వెనుక భాగంలో వంటగది తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలో దాచి ఉంచిన 36 తులాల బం గారు ఆభరణాలు, రూ. 3 వేల నగదు కనిపించలేదు. సమాచారం అం దుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఫింగర్ ప్రింట్స్ సేకరించారు. కేసు దర్యాప్తులో ఉంది.

భక్తులతో కిటకిటలాడిన కీసర, చీర్యాల

కీసర: కొత్త ఏడాది మొదటిరోజు అందులో శివుడికి ఇష్టమైన రోజు కలిసి రావడంతో సోమవారం కీసరగుట్ట భక్తులకుతో కిటకిట లాడింది. ఉదయం నుంచే నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు కీసరగుట్టకు తరలివచ్చారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తుల రాక పెరిగింది. స్వామి దర్శనానికి సుమారు 2 నుంచి 3 గంటల పాటు సమయం పట్టిం ది. గర్భాలయంలో కొలువైన స్వామివారిని (శివలింగాన్ని) భక్తులు దర్శించుకున్న అనంతరం ఆలయానికి ఎదురుగా ఉన్న శివలింగాలకు పూలు పాలతో అభిషేకాలు నిర్వహించారు. కుటుంబసమేతంగా హుడా పార్కులో కొద్దిసేపు సేదతీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ తెలిపారు.

లక్ష్మీనృసింహస్వామిఆలయానికి పోటెత్తిన భక్తులు.

చీర్యాల లక్ష్మీనర్సింహస్వామిదేవాలయానికి కుడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులు స్వామి వారిని దర్శిం చుకునేందుకు వచ్చారు. విష్ణుసహస్రపారాయ ణం, సుదర్శన నారాసింహహోమం, సత్యనారా యణ వత్రాలు తులసి పుష్పార్చన, ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం స్వామివారికి పల్లకీ సేవ, తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వ హించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ , ధర్మకర్త శ్రీహరి గౌడ్ తెలిపారు.



గుట్టలో స్వామిదర్శనం కోసం క్యూలైన్లలో నిల్చున్న భక్తులు





కీసరగుట్టలో భక్తుల రద్దీ



చీర్యాల: స్వామి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

- విద్యా, ఉపాధి రంగాలపై ప్రత్యేక దృష్టి
- ప్రభుత్వ ప్రాధాన్యతలకు పెద్ద పీట
- ‘సాక్షి’తో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి



సాక్షి, మేడ్చల్ జిల్లా: విద్య, ఉపాధి రంగాలపై 2018 సంవత్సరంలో ప్రత్యేక దృష్టిని సారించనున్నట్లు మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి తెలి పారు. నూతన సంవత్సరం సందర్భంగా ‘సాక్షి’తో ఆయన మాట్లాడారు. గతేడాది ఇంటర్మీడియట్‌లో రాష్ట్రంలో మేడ్చల్ జిల్లా మొదటి స్థానంలో నిలిచిం దన్నారు. ఈ ఏడాది కూడా ఇంటర్, పదోతరగ తిలో మెరుగైన ఫలితాలు దక్కించుకుంటామ న్నారు. కొత్త సంవత్సరం విద్యా రంగంలో ముంద డగు వేయటానికి అనేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఎంవీరెడ్డి వివరించారు. సంక్షేమ హాస్టళ్ల, రెసిడెన్షి యల్ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధిం చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామ న్నారు. జిల్లాలో ఉన్న విద్య అవకాశాలకు తోడు ఉపాధి రంగంలో రాణించేందుకు పలు సంస్థల సమన్వయంతో నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు పేర్కొన్నారు. అనేక రంగాల్లో తెలంగాణలో మేడ్చల్ జిల్లా ముందంజలో ఉందని .బహిరంగ మలమూత్ర విసర్జన రహిత (ఓడీఎఫ్) జిల్లాగా మేడ్చల్‌ను ప్రకటించుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్త్రీ నిధి, మిషన్ భగీరథ, హరిత హారం, పన్నుల వసూళ్ల వంటి విషయాల్లో తెలంగా ణలో జిల్లా ఫ్రంట్ లైన్‌లో ఉన్నట్లు కలెక్టర్ పేర్కొ న్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వ యంతో జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా పయనిస్తోం దన్నారు.

• వైద్యం, సంక్షేమంపై కేంద్రీకరణ

జిల్లాలో వైద్యం, అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రజల దరికి చేర్చే విషయంలో జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ తెలిపారు. కొత్తగా 17 యూపీహెచ్‌సీలు మంజూర య్యాయని, వీటిని త్వరలో ప్రారంభిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జనాభాకు అనుగుణంగా పీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా కేంద్ర ఆస్పత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు తెలి పారు. శామీర్‌పేట్ మండలం కేశవరం, లక్ష్మాపూర్ , మూడు చింతలపల్లి గ్రామాల్లో ప్రత్యేక అభివృద్ధి ఫండ్స్ కింద రూ.57.05 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, కల్యాణ లక్ష్మీ, షాదీముబా రక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా మన్నారు.

• కాలుష్యంపై యుద్ధం

జిల్లాలో 500 చెరువులు, కుంటల్లో చాలా వరకు మురికి కూపాలుగా మారాయని కలెక్టర్ తెలిపారు. పారిశ్రామిక వాడలకు తోడు 13 లక్షల వాహనాలతో కాలుష్యం ఎక్కువైందన్నారు. కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు. దీనిపై జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ తదితర శాఖలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహిం చి, మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రీట్ మెంట్ ప్లాంట్లు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. చెరువుల ,కుంటల నాలాలు కబ్జాకు గురయ్యాయని, వాటిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. పార్కులు, ఆట స్థలాలు, శ్మశాన వాటికలను అభివృద్ధి చేస్తామన్నారు.

• వ్యవసాయ అనుబంధ పంటలపై ..

జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన పంటలతో పాటు డైరీ, పాడి, కోళ్ల పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించ డంతో పాటు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పండ్లు, పూలు, కూరగాయల తోటలు, తీగ జాతి తోటలు అధికంగా ఉన్నాయన్నారు. రైతులకు రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు.

భక్తజన సంద్రం.. చిలుకూరు



మొయినాబాద్(చేవెళ్ల): కొత్త సంవత్సరం.. కోటి ఆశలతో భక్తులు చిలుకూరు బాట పట్టారు. బాలాజీ దేవాలయం సోమవారం భక్తజన సంద్రమైంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారు జాము 4గంటల నుంచే తరలి వచ్చారు. క్యూలైన్లు కిక్కిరిశాయి. ఆలయానికి కిలో మీటరు దూరంలోనే వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడంతో అక్కడి నుంచి ఆలయం వరకు భక్తులు నడక దారిన చేరుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయంలో ప్రదక్షిణలను పూర్తిగా రద్దుచేశారు. రెండు లైన్ల ద్వారా మహాద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి భక్తుల రద్దీ భారీగా పెరిగింది. స్వామివారి దర్శనానికి రెండు నుంచి మూడు గంటల సమయం పట్టింది. సాయంత్రం 5 గంటల వరకు సుమారు లక్ష మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అర్చ కులు, పోలీసులు అంచనా వేశారు. ఆలయ మేనేజింగ్ కమిటీ కన్వీనర్ గోపాలకృష్ణస్వామి, అర్చకులు రంగరాజన్ తదితరులు క్యూలైను, భక్తుల దర్శనాలను పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో సైతం భక్తులు బారులు తీరి సుందరేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

ధనుర్మాస పూజలు...

ధనుర్మాసం సందర్భంగా సోమవారం చిలుకూరు బాలాజీకి ఆలయ అర్చ కులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6.15 గంటలకు ధనుర్మాస ఆరాధన చేపట్టారు. అనంతరం నక్షత్ర హారతి, కుంభ హారతి, కర్పూర నీరాజనం సమర్పించారు. గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ ఉదయం చిలుకూ రుకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to vidya@sakshi.com

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant.

10th Class Special
Biology (EM)

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:

Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes


5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.

Haemodialysis



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) *Which parts of the plants are used as alkaloids?*

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) *What are the alkaloids which are used to control the diseases that occur in plants?*

A. Nicotine and Pyrethroids.

iii) *Name the parts of the plant from which we get alkaloids used as sedative*

A. Fruits and flowers

iv) *Name the alkaloid which is used to prevent malaria.*

A. Quinine

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | Child (or) Parent / Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).



BANK
POs, Clerks
Special
Reasoning

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, ***Subject Expert***

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4

3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4

(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒ Y / S+
∴ U is the daughter of Y ⇒ Y / S (+) —— U (−)
Y is the only child of D and D is married to X ⇒ D ⇔ X / Y
D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations

X ⇔ D —— P
(+) | (−) (?)
Y
(?)
S —— U
(+) (−)

5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.
P (−) ⇔ (+) —— R (−)
/ Q
⇒ P, R > Q
T is the daughter-in-law of S and S is eldest member of family.
S
/ (+) ⇔ T (−)

U is the father of only R and V. Therefore V got married to P.
U (+)
P ⇔ V (+) R (−)
/ Q
U doesn't have any sibling means U should get married to T.
S
/ U (+) ⇔ T (−)
P (−) ⇔ V (+) R (−)
/ Q (−)
R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2

9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

GEMINI

07.00 అమృత కలశం
07.30 అనుగ్రహం
08.00 శ్రీ ఆంజనేయం
08.30 **నేనున్నాను (సినిమా)**
11.30 నాగిని 2
12.00 నువ్వు నాకు నచ్చావ్
12.30 చక్రవాకం
13.00 నందిని
13.30 మొగలిరేకులు
14.00 అమ్మ నేను ఓ అమ్మాయి
14.30 శిరిడి సాయి
15.00 **శంభో శివ శంభో (సినిమా)**
18.00 ప్రతిఘటన
18.30 శ్రీ ఆంజనేయం
19.00 నాతిచరామి
19.30 జయ జయ వినాయక
20.00 మాతృదేవోభవ
20.30 శనీశ్వరుని దివ్యచరిత్ర
21.00 నందిని
21.30 జూ లకటక
22.30 **మిస్టర్ పర్ఫెక్ట్ (సినిమా)**

maa

07.00 హరహర మహాదేవ
08.00 రాశిఫలాలు దినఫలం
08.30 జానకి రాముడు
09.00 **పోకిరి (సినిమా)**
12.00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా
12.30 చిన్నారి పెళ్లికూతురు
13.00 కుంకుమ పువ్వు
13.30 చూపులు కలిసిన శుభవేళ
14.00 కార్తీకదీపం
14.30 **లీడర్ (సినిమా)**
18.00 ఉయ్యాలా జంపాలా
18.30 అగ్నిసాక్షి
19.00 లక్ష్మీ కళ్యాణం
19.30 కార్తీకదీపం
20.00 కోయిలమ్మ
20.30 కుంకుమ పువ్వు
21.00 సుందరకాండ
21.30 పవిత్ర బంధం
22.00 నీలి కలువలు
22.30 స్టార్ మా పరివార్ అవార్డ్స్ 2017

Z తెలుగు

07.30 శుభోదయం
08.30 **చందమామ (సినిమా)**
11.30 వారెవా
12.00 రారండోయ్ వేడుక చేద్దాం
13.00 బతుకు జట్కాబండి
14.00 గృహప్రవేశం
14.30 నా కోడలు బంగారం

15.00 సూర్యవంశం
15.30 కళ్యాణ వైభోగం
16.00 డ్రామా జూనియర్స్
చిలకలగూడ: వైకుంఠ ఏకాదశి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేందుకు తనవంతు కృషి చేస్తున్న నామాలగుండు కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ ఫౌండర్ చైర్మన్ నోముల ప్రకాశరావును సోమవారం ఆలయ ప్రాంగణంలో సన్మానించారు.

దుప్పట్ల పంపిణీ


కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన సభ్యులు

అల్వాల్: ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని అల్వాల్‌కు చెందిన యోగా టీమ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు అల్వాల్‌లో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య సిబ్బందికి సో మవారం దుప్పట్లను పంపిణీ చేశారు.

వర్గీకరణ లేక విద్యార్థులు నష్టపోతున్నారు

ఎంఎస్ఎఫ్ గ్రేటర్ ఇన్‌చార్జి శంకర్ మాదిగ

అడ్డగుట్ట: ఎస్సీ వర్గీకరణ విషయంలో బీజేపీ మోసపూరిత వైఖరిని అవలంబిస్తూ మాదిగ, మాదిగ ఉపకులాలను మోసం చేస్తోందని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జి కొంగరి శంకర్ మాదిగ ఆరోపించారు. సోమవారం అడ్డగుట్టలోని బాబూ జగ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాలులో ఎంఎస్ఎఫ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మెడిసిన్, ఇంజనీరింగ్ సీట్లలో మాదిగలకు అన్యాయం జరుగుతోందన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే తెలంగాణ రాష్ట్రంలో మాదిగ, మాదిగ ఉపకులాల విద్యార్థులు బీజేపీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జనవరి 6, 7 తేదీల్లో నాగార్జున సాగర్ వద్ద జరుగనున్న శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంఎస్ఎఫ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పి.యాదగిరి, జోగు దశరథ్, మల్లేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు పవన్, శ్రీధర్, అభిషేక్, శ్రీకాంత్, నవీన్, బాబు తదితరులు పాల్గొన్నారు.


ఎంఎస్ఎఫ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్రిస్మస్ కప్ విజేత ఆరెంజ్ టీమ్

మారేడుపల్లి: సెయింట్‌జాన్స్ స్పోర్ట్స్ కోచింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ కప్ 2017–18 క్రికెట్ విజేతగా ఆరెంజ్ టీమ్ నిలిచింది. సోమవారం విజేతలకు ఈస్ట్ మారేడుపల్లి సెయింట్‌జాన్స్ స్పోర్ట్స్ కోచింగ్ సెంటర్‌లో బహుమతుల ప్రదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ రంజీ ట్రోఫీ మాజీ కెప్టెన్ అనిరుధ్ సింగ్ , హెచ్‌సీఏ మాజీ సెక్రటరీ జాన్‌మనోజ్ హాజరై బహుమతులను అందజేశారు. అండర్ 14, 16 విభాగాల్లో సాఫ్ట్ బాల్, క్రికెట్ బాల్ పోటీలు డిసెంబర్ 26 నుండి 31 వరకు జరిగాయి. ఈ పోటీల్లో క్రికెట్‌లో శిక్షణ పొందుతున్న 21 క్రీడా జట్లు పాల్గొన్నాయి.

శరణుఘోషతో పులకించిన భక్తులు



లాలాపేట: స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తుల శరణు ఘోషతో ఆ ప్రాంతం మార్మోగింది. లాలాపేటలోని సంతోషిమాత ఆలయంలో సదా స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి బండ చంద్రారెడ్డి హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పూజలో స్వాములు గణేష్ యాదవ్, చిరంజీవి, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థులకు రాజకీయ శిక్షణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఎమ్మార్పీఎస్-టీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో నాగార్జునసాగర్‌లో మాదిగ విద్యార్థులకు రాజకీయ శిక్షణ ఇవ్వనున్నారు. సోమవారం ఎంఎస్ఎఫ్ నాయకులు ఆర్ట్స్ కళాశాల ఎదుట వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ కొల్లూరి వెంకట్ మాట్లాడుతూ మాదిగ విద్యార్థుల శిక్షణను విజయవంతం చేయాలని కోరారు. కొంగరి శంకర్, అలెగ్జాండర్, చందు, రమేష్, రాకేష్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవా పతకానికి జీఆర్‌పీ ఎస్ఐ కృష్ణారావు ఎంపిక



సికింద్రాబాద్: జీఆర్‌పీ సికింద్రాబాద్ స్పెషల్ బ్రాంచిలో పనిచేస్తున్న ఎస్ఐ పి.కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వం అందించే సేవా పతకానికి ఎంపికైనట్టు జీఆర్‌పీ ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు. జీఆర్‌పీ స్పెషల్ బ్రాంచ్‌లో నేరాల మిస్టరీ ఛేదించడం, నిందితులను పట్టుకోవడం వంటి విషయాల్లో ప్రత్యేక దృష్టి సారించినందుకుగాను కృష్ణారావు సేవా పతకానికి ఎంపికైనట్టు వారు తెలిపారు.

బధిర విద్యార్థులకు అన్నదానం

సికింద్రాబాద్: సీతాఫల్‌మండిలోని కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు సోమవారం బధిరుల వసతిగృహంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. మారేడుపల్లిలోని ఓరల్ చెవిటి, మూగ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

నూతన సంవత్సర వేడుకలు

మల్కాజిగిరి/అల్వాల్:/నేరేడ్‌మెట్/గౌతంనగర్: నియోజకవర్గ పరిధిలోని ఆయా డివిజన్లలో 2018 నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి 12గంటలకు కేక్‌లు కట్ చేయడంతోపాటు బాణసంచా పేల్చి కొత్త ఏడాది సంబరాలను ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు పార్టీలతో యువత ఆనందంగా గడిపింది. కొత్తని పురస్కరించుకుని ఆలయాలు కిక్కిరిశాయి. కాగా ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు పోలీసులు ప్రధాన రహదారులు, ముఖ్యమైన వంతెనల వద్ద నిఘా ఉంచారు.



మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న హనుమాన్‌పేట్ కాలనీ వాసులు



నేరేడ్‌మెట్: డిఫెన్స్ కాలనీలో ఓ ఇంటి ముందు కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ వేసిన ముగ్గు



మల్కాజిగిరి: మాజీ మంత్రి సర్వేసత్యనారాయణ, నందికంటి శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



గౌతంనగర్: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎస్ సోలార్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్‌గౌడ్



గౌతంనగర్: కార్పొరేటర్ శిరీషారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం



అల్వాల్: వెంకటాపురంలోని షాలేము ప్రార్థనా మందిరంలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ సబిత



కార్పొరేటర్ శ్రీదేవికి శుభాకాంక్షలు తెలుపుతున్న మాతృపురి కాలనీవాసులు, టీఆర్ఎస్ నాయకులు



సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, జీఎన్‌వి సతీష్‌కుమార్, గణేష్



అల్వాల్ నుంచి మొయినాబాద్ చర్చికి వెళుతున్న క్రైస్తవులు



మౌలాలిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపాల్ శంకరయ్య



కుమ్మరిబస్తీలో వేడుకలు

ట్రాఫిక్ ఉల్లంఘనులపై కొరడా

- తార్నాకలో రోజుకు వంద కేసులు
- 50వాహనాల జప్తు

తార్నాక: ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడే వాహనదారులపై నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝళిపిస్తున్నారు. నిబంధనలకు లోబడి వాహనాలు నడపక పోవడం....లైసెన్సు, ఇతర డాక్యుమెంట్లు లేకుండా వాహనాలు నడపటం..నో పార్కింగ్‌లో వాహనాలు నిలపడం.. మైనార్టీలకు వాహనాలు ఇవ్వడం వంటి వాటిపై పోలీసులు జరిమానా విధించడంతో పాటు గత ఆగస్టులో నూతనంగా అమలులోకి తెచ్చిన పాయింట్ల విధానాన్ని కూడా అమలు చేస్తున్నారు. ఒక్కో వాహనదారునికి ఏడాదికి 12 పాయింట్లు ఉండగా, ఏడాదిలోపు కేటాయించిన పాయింట్లు అయిపోతే వారి లైసెన్సులను కూడా రద్దు చేస్తున్నారు. నిబంధనలకు ఉల్లంఘించే వారికి జరిమానాతో పాటు కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష కూడా తప్పదంటున్నారు.



వాహనదారులకు జరిమానా విధిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

జీఓ 26 ప్రకారంగా నిబంధనలు..

వాహనదారులు సురక్షితంగా, సాధ్యమైనంత తొందరగా ఇంటికి చేరుకునేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 2017 ఏప్రిల్ 24న జీఓ 26ను విడుదల చేసింది. ఈ జీవో ప్రకారంగా ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడే వారికి జరిమానాలతో పాటు పాయింట్ల విధానాన్ని కొత్తగా ప్రవేశపెట్టింది. 12 పాయింట్లు పూర్తి అయితే వారి లైసెన్సు ఏడాది నుంచి మూడేళ్ల వరక బ్లాక్‌లిస్టులో పెడతారు.

వాహన ఇన్సూరెన్స్ తప్పని సరి...

ఇప్పటి వరకు నగరంలో హెల్మెట్ ధరించని వాహనదారులకు చలాన్లు విధిస్తున్నారు. అయితే ఇప్పుడు ఇన్సూరెన్స్ కూడా తప్పక చేయించాలని, పత్రాలు లేకపోతే అపరాధ రుసుం చెల్లించక తప్పదని తెలుపుతున్నారు. కొత్తగా వచ్చిన ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ప్రతి వాహనదారుడు ఆర్‌సీ, లైసెన్సు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ చెకప్ డాక్యుమెంట్లు ఉండాలని సూచిస్తున్నారు.

తార్నాక ప్రాంతంలో రోజుకు 100 కేసులు


నిత్యం రద్దీగా ఉండే తార్నాక ప్రాంతంలో రోజుకు వంద మంది వాహనదారులపై కేసులు నమోదు అవుతున్నాయని పోలీసులు పేర్కొంటున్నారు.

సాక్షి
హైదరాబాద్
మంగళవారం | జనవరి | 2 | 2018

మేడ్చల్

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

మేడ్చల్:	98491 37477
మేడ్చల్ రూరల్:	99125 61272
కీసర:	98480 45565
ఘట్‌కేసర్:	92462 08881
ఘట్‌కేసర్ టౌన్:	93900 05133
శామీర్‌పేట్:	96669 22234
జవహర్‌నగర్:	97053 47206



వైభవంగా లక్ష దీపార్చన



మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం లక్ష దీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చక గురుస్వామి ఇంద్రకంటి క్రిష్ణమూర్తి గురుస్వామి నేతృత్వంలో మహపడి పూజను నిర్వహించి సోమవారం సాయంత్రం లక్ష దీపాలను వెలగించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో గురుస్వాములు రాజేశ్వర్‌గురుస్వామి, గురుస్వాములు నారెడ్డి నందారెడ్డి, మండల మురళీధర్, నర్సింహ్మా, రామశర్మ, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబురం



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మండల టీఆర్‌ఎస్ నాయకులు



ముగ్గులు వేస్తున్న మహిళలు



పూడూర్‌లో యాదవ సంఘంలో నూతన సంవత్సర వేడుకలు



జవహర్‌నగర్‌లో న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్న దివ్యాంగులు, మహిళలు



ఘట్‌కేసర్‌టౌన్‌లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



ఎమ్మెల్యేను కలిసిన కీసర మండల ప్రజాప్రతినిధులు

మేడ్చల్ జోన్ బృందం: నూతన సంవత్సరం వేడుకలను మేడ్చల్‌లో ఘనంగా నిర్వహించారు. 2017 కు వీడ్కోలు పలుకుతూ 2018 కి స్వాగతం పలుకుతూ ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి న్యూఇయర్‌కు స్వాగతం పలికారు. మహిళలు ఉదయం ఇళ్ల ముందర రంగురంగుల ముగ్గులతో లోగిళ్లను అందంగా అలంకలరించారు. కొత్త సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటూ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



సెలబ్రిటీ క్లబ్‌లో న్యూ ఇయర్ వేడుకలు



జవహర్‌నగర్‌లోని చర్చిలో ప్రార్థనలు చేస్తున్న చిన్నారులు

ఎమ్మెల్యేను కలిసిన నేతలు

కీసర: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డిని కీసర మండల వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, టీఆర్‌ఎస్ నేతలు కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కౌకుట్ల చంద్రారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మోర రవికాంత్, నేతలు మాదిరెడ్డి బండారు మల్లేష్ యాదవ్ తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

న్యూస్ బాక్స్

నేడు 104 వైద్యసేవలు

ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ క్లస్టర్ పరిధిలోని ఫిర్జాదిగూడ, దేవేందర్‌నగర్‌లో మంగళవారం 104 వైద్యసేవలు అందించనున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి నారాయణ్‌రావ్ తెలిపారు. వైద్య పరీక్షలతోపాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేస్తామన్నారు.

వైభవంగా సామూహిక మహా పడిపూజ



కీసర: మండలంలోని రాంపల్లి గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గ్రామంలోని రామాలయ దేవాలయం వద్ద నిర్వహించిన సాముహిక అయ్యప్ప దీక్షలో పెద్ద ఎత్తున అయ్యప్పదీక్షదారులు పాల్గొన్నారు. గత 25 ఏళ్లు గా ప్రతి యేడు జనవరి 1న రా మాలయదేవాలయం వద్ద సాముహిక అయ్యప్ప పూజను నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటీ తెలిపింది.

సీఎం కేసీఆర్‌ను కలిసిన సంతోష్‌గౌడ్



కీసర: కీసర మండలం అహ్మద్‌గూడ గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ నేత సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు టీఆర్‌ఎస్ యువజన నేతలు నగరంలోని ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మజీద్‌లో చోరీ

కీసర: దొంగలు విలువైన వస్తువులను దోచుకెళ్లిన సంఘటన బర్సిగూడ హుసేన్ మజీద్‌లో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. బర్సిగూడా గ్రామంలో గల మజీద్ తాళం పగులగొట్టిన గుర్తుతెలియని దుండగులు అందులో ఉన్న రెండు ఆప్లిపేర్స్(సౌండ్‌ సిస్టమ్స్) జనరేటలను దోచుకెళ్లారు.

బీసీ విద్యార్థులకు దుస్తుల పంపిణీ



కీసర: భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల సంక్షేమానికి ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమని బీజేపీ జిల్లాప్రధాన కార్యదర్శి కందాడి సత్తిరెడ్డి అన్నారు. ఆదివారం నాగారం గ్రామంలోని బీసీ విద్యార్థులకు భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో అందజేసిన దుస్తులు, పరుపులను ఆయన పంపిణీ చే శారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నే తలు యాదిరెడ్డి, మల్లేష్‌యాదవ్, సాయినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మహేందర్‌రెడ్డి దంపతులకు ఆశీర్వచనం



మంత్రి మహేందర్‌రెడ్డి దంపతులకు ఆశీస్సులను అందజేస్తున్న వేదపండితులు

కీసర: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం మంత్రి మహేందర్‌రెడ్డి దంపతులకు కీసరగుట్ట వేదపండితులు స్వామివారి ఆశీర్వచనం అందజేశారు. ఈ మేరకు నగరంలోని మంత్రి నివాసానికి తరలివెళ్లిన కీసర గుట్ట వేద పండితులు ఆశీస్సులను అందజేయగా, స్వామివారి మహాప్రసాదాన్ని ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ సునితారెడ్డిలు మాట్లాడుతూ కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలకు ఈ ఏడాది అంతా మంచి జరగాలని కోరుకున్నామన్నారు. వంశపారం పర్యధర్మకర్తలు తటాకం రమేష్, వేదపండితులు మోత్కూరు రవి, తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం వేదపండితులు మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు దేవేందర్‌గౌడ్‌లకూ కీసరగుట్ట స్వామివారి ఆశీర్వచన్నాన్ని అందజేశారు.


విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

జవహర్‌నగర్: అంబేద్కర్‌నగర్‌లోని విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ సంఘం –2018 క్యాలెండర్‌ను ఆ సంఘం ప్రతినిధులు సోమవారం ఆవిష్కరించారు. అంబేద్కర్‌నగర్ విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ అధ్యక్షుడు రాపాక వెంకటేశ్వర్లుచారి, గౌరవ అధ్యక్షుడు దొంతోజు వెంకటాచారిల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు గుడిపెల్లి సోమయ్యచారి, ప్రధాన కార్యదర్శి కర్ణకంటి శ్రీరాములు చారి, సహాయకార్యదర్శి ఎన్.దేవాచారి, కోషాధికారి కాసోజు రాజుచారిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



జగపతిరావు (ఫైల్)

జవహర్‌నగర్: ఇంటి నుండి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. మల్కాజిగిరి మండలం వసంతపురి కాలనీకి చెందిన క్రొవడి జగపతిరావు(74) కాప్రా లక్ష్మీపురికాలనీలో నివాసముండే పద్మ ఇంటికి వచ్చాడు. డిసెంబర్ 31న సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో సమీప ప్రాంతాలలో గాలించినా ప్రయోజనం లేకపోవడంతో సోమవారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెట్టును ఢీకొన్న బైక్

యువకుడి మృతి

కీసర: చెట్టును బైక్ ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని స్నేహకాలనీకి చెందిన వల్లపురాజు(25) కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి తాను పనిచేసే చోటు మండలంలోని అంకిరెడ్డిపల్లినుంచి కీసరకు బైక్‌పై బయలుదేరాడు. మార్గమధ్యలో కీసర సమీపంలోని పెద్దమ్మ చెరువు సమీపంలోని చెట్టుకు అదుపుతప్పిన వేగంతో వచ్చి ఢీకొట్టాడు. దీంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సర్వీస్ రోడ్ల కూడళ్లు.. ప్రమాదాల నిలయాలు

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్



ఘనాపూర్ సర్వీస్ రోడ్డులో ప్రమాదకరమైన కూడలి

ఘట్‌కేసర్‌టౌన్: ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుంచి ఘనాపూర్, అన్నోజీగూడ రాజీవ్ గృహకల్పకు వెళ్లే దారిలోని సర్వీస్ రోడ్ల కూడళ్లలో తరుచుగా ప్రమాదాలు జరిగి స్థానికులు గాయాల భారిన పడుతున్నారు. ఘట్‌కేసర్ నుంచి విజయవాడ వైపు, వీరపట్నం నుంచి ఘట్‌కేసర్‌కు వచ్చే వాహనాలు ఫకీర్‌టెక్యా, ఘనాపూర్ సర్వీస్ రోడ్డు వీయూపీ కూడళ్లలో స్పీడ్ బ్రేకర్లు నిర్మించకపోవడంతో వాహనదారులు వేగంగా ప్రయాణించి ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా అవుటర్ రింగు రోడ్డు అధికారులు స్పందించి ఆయా కూడళ్లలో స్పీడ్ బ్రేకర్లను నిరిమ్ంచాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

అంత్యక్రియలకు భాస్కర్‌యాదవ్ ఆర్థిక సాయం



నారాయణ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న భాస్కర్‌యాదవ్

మేడ్చల్: మేడ్చల్ చెక్‌పోస్ట్ ప్రాంతంలో ఓ పేద వ్యక్తి మరణించడంతో ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్‌యాదవ్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. చెక్‌పోస్ట్ వద్ద నారాయణ అనే వ్యక్తి కుటుంబం ఓ గుడిసె వేసుకుని జీవనం సాగిస్తోంది. నారాయణ అనారోగ్యంతో సోమవారం ఉదయం మరణించాడు. పేద కుటుంబం కావడం అంత్యక్రియలు చేసే స్థోమత లేకపోవడం, మగదిక్కు లేకపోవడంతో స్థానిక టీఆర్ఎస్ నాయకుల సమాచారంతో విషయాన్ని భాస్కర్ యాదవ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సూచన మేరకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు భాస్కర్‌యాదవ్ తెలిపారు. భాస్కర్‌యాదవ్ వెంట టీఆర్ఎస్ నాయకులుశేఖర్, యాదగిరి, టింకు ఉన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన బైక్

యువకుడికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో ధ్వంసమైన విద్యుత్ స్తంభం

జవహర్‌నగర్: అతివేగంతో ద్విచక్రవాహనం అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటనలో యువకుడు తీవ్ర గాయలపాలయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలాజీనగర్‌లో నివసించే జీవన్‌రెడ్డి(20) సోమవారం మధ్యాహ్నం ద్విచక్రవాహనంపై బాలాజీనగర్ నుండి చెన్నాపురం ప్రధాన రహదారిలో ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో వాహనవేగం అతిగా ఉండడంతో అదుపుతప్పి చెన్నాపురం చౌరస్తాలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. దీంతో విద్యుత్ స్తంభం రెండు ముక్కలైంది. జీవన్‌రెడ్డి తలకు బలమైన గాయాలై తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానిక ఆస్పత్రికి తరలించారు. బాలాజీనగర్ నుండి అంబేద్కర్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిలో స్పీడ్‌బ్రేక్‌లు లేకపోవడంతో యువకులు అతివేగంగా వెళ్లి ప్రమాదాల పాలవుతున్నారని, ఉన్నతాధికారులు స్పందించి ప్రధాన కూడల్లలో స్పీడ్‌బ్రేక్‌లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడిగా రహమాన్



మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్‌తో రహమాన్ తదితరులు

ఘట్‌కేసర్‌టౌన్: కాంగ్రెస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడిగా ఘట్‌కేసర్‌కు చెందిన రహమాన్‌ను నియమించారు. మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ నివాసంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం రహమాన్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్, బండ్లగూడ నాగేష్‌గౌడ్, పల్లపు రమేష్ పాల్గొన్నారు.

శబరిమలకు బయలుదేరిన స్వాములు



ఘట్‌కేసర్‌టౌన్: ఘట్‌కేసర్ పట్టణంలోని శివారెడ్డిగూడ శ్రీ దండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో శ్రీ ధర్మశాస్త్ర సేవ సమితి సన్నిధానంలో నియమ నిష్ఠలతో పూజలు ఆచరించిన అంకం రాజుస్వామి ఆధ్వర్యంలోని అయ్యప్పల బృందం సోమవారం శబరిమలకు బయలు దేరారు. ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజల అనంతరం వరదాచార్యులుశర్మ స్వాములకు ఇరుముడి కట్టి ఆశీర్వాదించి సాగనంపారు.

బీజేపీ బలోపేతానికి చర్యలు



బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మోహన్‌రెడ్డి తదితరులు

కీసర: గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి చర్యలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపల్లి మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాంపల్లి దాయర గ్రామంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ ఒక బలమైన శక్తిగా ఎదిగి అధికారంలోకి రానుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్, టీడీపీకి చెందిన సహదేవ్, కిష్టయ్య, చంద్రయ్యలు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, నేతలు ఐలయ్యయాదవ్, అశోక్,నరేందర్, నవీన్, పద్మారావ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలను ఆదుకోవాలి



నిరుపేద చిన్నారులకు దుస్తులను అందజేసిన విజయ్‌కుమార్

ఘట్‌కేసర్: నిరుపేదలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకురావాలని ప్రేమహస్తం పౌండేషన్ వ్యవస్థాపకులు దార్ల విజయ్ కుమార్ అన్నారు. మండలంలోని ఎన్ఎఫ్‌సీనగర్‌లో సోమవారం సుమారు 100 మంది నిరుపేదలకు దుస్తులను అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ సంపాదనలో కొంత భాగం సమాజిక సేవకు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో పౌండేషన్ ప్రతినిధులు దార్ల ఎలిజబెత్, నాగేశ్వరరావు, జోసెప్, సరళ, రోజ తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

కుత్బుల్లాపూర్:	97053 47192
జగద్గిరిగుట్ట:	95530 22224
సుభాష్‌నగర్:	79893 83158
దుండిగల్:	93908 40390
సూరారం:	98493 50144
గాజులరామారం:	99516 16081
చింతల్:	98666 59286
జీడిమెట్ల:	99085 05819
రంగారెడ్డినగర్:	98666 59286
నిజాంపేట్:	97053 48167



ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు



ఎమ్మెల్యే వివేకానంద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నేతలు



ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

కుత్బుల్లాపూర్: నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లను వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, నాయకులు పెద్ద ఎత్తున వారి నివాసాలకు వెళ్లి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మందుబాబులపై పోలీసుల నజర్

- అర్ధరాత్రి నుంచి ఔటర్ రింగ్ రోడ్డుపై రాకపోకలు బంద్
- విస్తృతంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు.. 117 కేసులు నమోదు

కుత్బుల్లాపూర్: అధికారుల సమన్వయం.. ఆకస్మిక తనిఖీలు.. పూర్తి బందోబస్తు నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా న్యూఇయర్ వేడుకలు ఆదివారం రాత్రి (డిసెంబర్ 31న) సాగాయి. ఒక పక్క ఎక్సైజ్.. మరో పక్క లా అండ్ ఆర్డర్.. ఇంకో పక్క ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు.. ఇలా మందుబాబులను కట్టడి చేయడంతో రోడ్డుపై ఎగిరే యువత గప్‌చుప్‌గా వేడుకలు జరుపుకున్నారనే చెప్పుకోవచ్చు. అర్ధరాత్రి వరకు కొనసాగిన తనిఖీల్లో



డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు

వందల సంఖ్యలో మద్యం తాగి పట్టుబడ్డారు. ఎక్కడా ఎలాంటి గొడవలకు ఆస్కారం ఇవ్వకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. రాత్రి 12 గంటల తరువాత కండ్లకోయ నుంచి శామీర్‌పేట్, కీసరకు వెళ్లే రోడ్డుతో పాటు పటాన్‌చెరువుకు వెళ్లే ఔటర్ రింగ్ రెండు రోడ్లపై రాకపోకలు నిలిపి వేశారు. సోమవారం ఉదయం 6 గంటల వరకు ఈ నిబంధన కొనసాగింది.

ఎక్కడికక్కడే డ్రంకన్ డ్రైవ్‌లు..

అల్వాల్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ట్రాఫిక్ సీఐ రాములు నేతృత్వంలో ఎస్‌ఐలు పురుషోత్తమ్, చంద్రశేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, గోపరాజు, కిషోర్‌లతో కలిసి పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్, తూముకుంట వద్ద రెండు చోట్ల డ్రంకన్ డ్రైవ్ నిర్వహించి సుమారు 65 మందిపై కేసులు నమోదు చేశారు. అదే విధంగా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ఐడీపీఎల్ కాలనీ, సాయిబాబానగర్‌లో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించగా 52 మందిపై కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్ 'సాక్షి'కి తెలిపారు.

ఓ క్లబ్‌పై కేసు నమోదు..



మేడ్చల్ డివిజన్ ఎక్సైజ్ పోలీసులు డెకాయ్ ఆపరేషన్ ద్వారా ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఐదు బృందాలుగా సుమారు 20 ఈవెంట్లను పరిశీలించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ గణేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, బాలానగర్ ఎక్సైజ్‌ల సీఐల నేతృత్వంలో ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. మేడ్చల్ కంట్రీ క్లబ్‌లో పర్మిట్ లేకుండా వేడుకలు నిర్వహిస్తున్నందున ఈవెంట్ మేనేజర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. వేడుకలు సాఫీగా జరిగాయని ఈఎస్ గణేశ్‌గౌడ్ 'సాక్షి' కి తెలిపారు.

– గణేశ్‌గౌడ్, మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్

చెక్ పోస్టుల ఏర్పాటుతో విజయం సాధించాం



పేట్‌బషీరాబాద్ ఏసీపీ డివిజన్ అల్వాల్, శామీర్‌పేట్, మేడ్చల్, దుండిగల్, పేట్ బషీరాబాద్ పీఎస్‌ల పరిధిలో ఒక వైపు జాతీయ రహదారి, మరో వైపు రాష్ట్ర రహదారి, ఇంకో వైపు రాజీవ్ రహదారి.. ఇలా మూడు రహదారుల వెంట 20 ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి అర్ధరాత్రి 2 గంటల వరకు వాహనాల తనిఖీ చేపట్టామని ఏసీపీ అందె శ్రీనివాస్‌రావు అన్నారు. ఈ కారణంగానే ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరుగలేదని తెలిపారు.

– అందె శ్రీనివాస్‌రావు, పేట్‌బషీరాబాద్ ఏసీపీ

న్యూస్ బాక్స్

వైఎస్ విగ్రహానికి జలాభిషేకం



షాపూర్‌నగర్ చౌరస్తాలో వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేస్తున్న దృశ్యం

సూరారం: నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్సార్ సీపీ అభిమానులు సోమవారం షాపూర్‌నగర్‌లో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ కార్మిక నాయకుడు రాజారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి జలాభిషేకం చేసి శుభ్రం చేశారు. అనంతరం పూల మాలలు వేశారు. సూరిబాబు, దేవేందర్ రెడ్డి, నాగరాజు, ప్రతాప్, పుల్లారెడ్డి, రాజేష్, సుదర్శన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శేఖర్, హర్షా, ఆసిఫ్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఏ రోడ్డు చూసినా గుంతలమయమే..!

- పట్టించుకోని అధికారులు
- అవస్థలు పడుతున్న ప్రజలు
- ఇదీ రాజీవ్‌గాంధీనగర్ దుస్థితి

సూరారం: గ్రేటర్‌లో అంతర్భాగంగా ఉన్న ఆ కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఒక్కో ఇంటికి వెళ్లాంటే పక్కటెముకలు జరగాల్సిందే.. అదుపు తప్పితే ఇక అంతే... కాలనీ ఏర్పడి 37 సం.లు కావస్తున్నా నేటికి సరైన రోడ్లు లేవు. ఏ రోడ్డు చూసినా గుంతలమయం, బండరాళ్లు దర్శనమిస్తాయి.. ఈ దారిన వెళ్లాలంటే సర్కస్ ఫీట్లు తప్పవు.. సూరారం డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ 1980లో ఏర్పడింది. సుమారు 1,400 ఇళ్లు, 5వేల జనాభా ఉన్నారు. ఈ కాలనీలో 21 రోడ్లు ఉండగా కొన్ని చోట్ల మచ్చుకైనా సీసీ రోడ్లు కనిపించవు. దీంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం.



రోడ్డు నంబరు 12లో...



రోడ్డు నంబరు 19లో...



రోడ్డు నంబరు 10లో...

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో సమస్యలు..

రోడ్డు నెంబరు 10లో గత సంవత్సరం మార్చిలో భూగర్భ డ్రైనేజీ లైన్ వేశారు. అయితే రోడ్డు వేయకపోవడంతో మ్యాన్‌హోళ్లు పైకి లేచి రాకపోకలకు ఆటంకంగా మారాయి. ఇదే రోడ్డులో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నరు. రోడ్డు నెంబరు 12లో అక్టోబరులో భూగర్భ డ్రైనేజీ కోసం రోడ్డును తవ్విన కాంట్రాక్టర్ నేటికి పూర్తి చేయడం లేదు. ఆ ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు, ప్రజలు పడి గాయాల పాలవుతున్నారు.ఇక రోడ్డు నెంబరు 19లో బండరాళ్లు ఉండడంతో అటుగా వెళ్లాంటే గుట్టలు ఎక్కాల్సిందే. అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు ఫిర్యాదు చేస్తున్నా స్పందించిన దాఖలాలు లేవు. కనీసం రాళ్లను కొట్టి మెట్లను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు..



ఏదైనా పని నిమిత్తం బయటకు వెళ్లి రావాలంటే ఎత్తైన బండరాళ్ల ఎక్కి దిగాలంటే మోకాళ్లు నొస్తున్నాయి. రోడ్డు బండలతో ఉండడంతో వాహనాలను దూరంగా పార్కు చేయాల్సి వస్తోంది. బండరాళ్లపై కనీసం మెట్లను చెక్కితే చిన్నారులు, వృద్ధులకు సౌకర్యంగా ఉంటుంది. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు.

– బాబ్జమ్మ, స్థానికురాలు

శ్రీశైలంగౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ


శ్రీశైలంగౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న లక్ష్మీనారాయణ, సొరభ్‌సింగ్


శాలువతో సత్కరించి బొకే అందజేస్తున్న దృశ్యం


చిన్నారికి కేక్ తినిపిస్తున్న శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఇంటి వద్ద పండగ వాతావరణం నెలకొంది. షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసం అభిమానులు, కార్యకర్తలు, నేతలతో నిండిపోయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శ్రీశైలంగౌడ్‌ను శుభాకాంక్షలతో ముంచెత్తారు. పలువురు శాలువలతో సత్కరించి బొకేలు అందజేశారు. కురుమ సంఘం నేతలు చింతకుంట లింగం యాదవ్, వెంకటేశ్‌యాదవ్‌లతో పాటు నరేంద్రవర్మ, సాగర్, కూన నరేష్‌గౌడ్, దూలపల్లి వార్డు మెంబర్ శివకుమార్, షాపూర్‌నగర్ మార్వాడీ సంఘం ప్రతినిధులు, కాకతీయనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూర రవీందర్‌గౌడ్, మహిళా నాయకురాళ్ల ఆర్.లక్ష్మి, బైరి భాస్కర్‌గౌడ్, ప్రైవేట్ స్కూళ్ల అసోసియేషన్ ప్రతినిధులు, కొంపల్లి కాంగ్రెస్ నేత ఆదిరెడ్డి మోహన్‌రెడ్డి, సోమిరెడ్డి, వల్లపు కృష్ణ, చౌదరిగారి బుచ్చిరెడ్డి, సొరభ్‌సింగ్, కార్మిక నేత శరగడం నరసింగరావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కేపీ వెంకటేశ్‌గౌడ్, సత్యనారాయణ, బాచుపల్లి దూస కంటి వెంకటేశ్, ఇంద్రసేనారెడ్డి, యూత్ నాయకుడు కందాడి సుదర్శన్‌రెడ్డి, కృష్ణయాదవ్, గౌరిగె బాలప్ప, బేక్ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు సుంకరి సాయిప్రతాప్, గుబ్బల లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్ గుప్త, మాజీ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.


కేక్ తినిపిస్తున్న కార్మిక సంఘం నేత సత్యనారాయణ


బొకే అందజేస్తున్న ప్రైవేట్ స్కూళ్ల ప్రతినిధులు


శ్రీశైలంగౌడ్‌ను కలిసిన సుంకరి సాయిప్రతాప్

సయ్యద్ సలీం జన్మదినం


సలీంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ రాజు

జగద్గిరిగుట్ట: బాచుపల్లి ఉప సర్పంచ్ సయ్యద్ సలీం జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పలువురు అభిమానులు సలీంకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంద్రనగర్‌లో అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ జగన్, కాసాని వీరేశ్, మాజీ సర్పంచ్ కాసాని సుధాకర్, వార్డు సభ్యులు దివాకర్, వెంకటేశ్, మహేందర్, నాయకులు చంద్రగిరి సతీష్, ఇంద్రగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆహార పదార్థాల అందజేత


మహిళలకు ఆహార పదార్థాలు అందజేస్తున్న దృశ్యం

జగద్గిరిగుట్ట: శ్రీనివాస్‌నగర్‌లోని హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం పేద మహిళలకు ఆపన్న హస్తం పేరిట ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. బియ్యం, కందిపప్పు, నూనె, పసుపు, కారం, ఉప్పు, చక్కెర, సేమియా, పచ్చడి ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సహాయం చేసిన లతీఫ్ బాయి, గిరిజా కుమారి కుటుంబ సభ్యులకు హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవి, సాత్విక, నవీన్, దొరబాబు, నాగేశ్, వినయ్‌గౌడ్, షాకిర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐకి సత్కారం


సీఐగా పదోన్నతి పొందిన పవన్‌ను సన్మానిస్తున్న సంజీవ్‌కుమార్, కాలనీ వాసులు

సుభాష్‌నగర్: సీఐగా పదోన్నతి పొందిన దుండిగల్ ఎస్ఐ పవన్‌ను సోమవారం మాజీ వార్డు సభ్యుడు సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో సాయిబాబానగర్ వాసులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో సూరారం కాలనీ ప్రాంతంలో ఎక్కువగా నేరాలు జరిగేవని, ఈ సెక్టార్‌లో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పవన్ స్థానిక యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మార్పు తేవడంతో క్రైమ్ రేట్ తగ్గిందని గుర్తు చేశారు. పవన్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, నగేష్, సంతోష్ పాటిల్, విజయేందర్‌రెడ్డి, శ్రీకాంత్ ఉన్నారు.

న్యూ ఇయర్ వేడుకలు


కేక్ కట్ చేస్తున్న 'సాక్షి' హాకర్స్

కుత్బుల్లాపూర్: జగద్గిరిగుట్ట 'సాక్షి' హాకర్స్ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం తెల్లవారుజామున సుమారు 60 మంది హాకర్స్, 'సాక్షి' ఏసీవోలు, ఎస్ఆర్‌లతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఘనంగా కార్పొరేటర్ జన్మదిన వేడుకలు


కార్పొరేటర్ సత్యనారాయణను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

సూరారం: సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ 52వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై పూల మాల వేసి కేకును కట్ చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. డీపీ కాలనీకి చెందిన పీవీ రాజు, చంద్రశేఖర్ గౌడ్ గజమాలతో కార్పొరేటర్‌ను, ఎమ్మెల్సీని సత్కరించారు. కార్పొరేటర్లు జగన్, రావుల శేషగిరి, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కొలను శ్రీనివాస్‌రెడ్డి, నాగిళ్ల శ్రీనివాస్, అమూర ఇంద్రసేన గుప్త, రఘు తదితరులు పాల్గొన్నారు.

5న ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరం

సూరారం: ఈ నెల 5న ఉచిత కన్సల్టేషన్ డయాబెటిక్ క్యాంప్ ఎండో క్రైనాలజిస్ట్‌లచే డయాబిటీస్, ఒబెసిటీ, థైరాయిడ్, హార్మోన్స్ టెస్ట్‌లను నిర్వహిస్తున్నట్లు ఐడియా క్లినిక్స్ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, ఈ-సేవ వద్ద ప్రియదర్శిని పక్కన సుచిత్రా రోడ్డులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కొరకు ఫోన్: 040-40112000, సెల్: 800816 6166 నెంబర్లలో సంప్రదించవచ్చు.

భవానీ సెంచరీ వృథా..

ఆరు పరుగుల తేడాతో ఆర్‌సీప రెడ్ విజయం


భవానీ (151)

కుత్బుల్లాపూర్: భవానీ విజృంభించి సెంచరీ సాధించినా ఆ జట్టు ఆరు పరుగుల తేడాతో ఓటమి పాలైంది. రసవత్తరంగా జరిగిన ఇంటర్ స్కూల్ పోటీల్లో ఆర్‌సీప రెడ్ జట్టు ఆర్‌సీపీ బ్లూపై 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. సోమవారం గండిమైసమ్మలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఆర్‌సీప రెడ్ మొదట బ్యాటింగ్ చేసి 379/8 పరుగులు చేసింది. ఆ జట్టులో కౌశిక్ (78), శశిధర్ (51), ఉదయ్ 59 నాటౌట్, రంగు శ్రీకర్‌గౌడ్ 29 నాటౌట్‌లుగా నిలిచారు. బౌలింగ్ కీర్తిత్ 3/35 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన ఆర్‌సీప బ్లూ జట్టులో భవానీ (151) తన శైలిలో విజృంభించి ఆడాడు. సంస్కార్ (25) చేశాడు. మిగతా బ్యాట్‌మెన్స్ విఫలం కావడంతో 373 పరుగులకు ఆలౌటై ఆరు పరుగుల తేడాతో ఓటమి పాలైంది. శశిధర్ 4/50 వికెట్లు తీశాడు.

అలరించిన అయ్యప్ప గీతాలు


అయ్యప్ప పడిపూజలో భక్తులు

జీడిమెట్ల: సుభాష్‌నగర్ డివిజన్ సాయిబాబానగర్‌లో సోమవారం నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ ఆద్యంతం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. అయ్యప్ప గీతాలు, భజనలతో ఆ ప్రాంతం పులకించి పోయింది. పూజల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు. అనంతరం స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. పూజల్లో కన్నెస్వామి విశ్వనాథ్, రత్నగిరి, వెంకటరమణ, సత్తిబాబు, రాజశేఖర్, గుబ్బల లక్ష్మీనారాయణ ఉన్నారు.

సాక్షి
హైదరాబాద్
మంగళవారం | జనవరి | 2 | 2018
6
ఉప్పల్



మీ ప్రాంత సమస్యలపై సమాచారమివ్వండి..

ఉప్పల్:	97053 48172	నాచారం:	97054 44097
ఏఎస్‌రావునగర్:	99511 36595	కుషాయిగూడ:	98482 67088
కాప్రా:	99487 88266	మల్లాపూర్:	90100 15503
బోడుప్పల్:	97053 47203	హబ్సిగూడ:	9849460939
రామంతాపూర్:	90102 00203	మేడిపల్లి:	90100 15963

•ఫుడ్ ఫెస్టివల్

రామంతాపూర్: శ్రీనగర్‌కాలనీలోని గ్రామర్ హైస్కూల్లో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా సోమవారం నర్సరీ, యూకేజీ విద్యార్థులకు కూరగాయలపై అవగాహన కల్పించారు. ఆయా కూరగాయల చిత్రాల నమూనాలను ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కూరగాయలపై చిన్నారులకు అవగాహన కల్పించడానికి ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించామన్నారు. ప్రిన్సిపాల్ రూపారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కూరగాయలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

సరికొత్త ఆశలతో..



రంగవల్లులతో నూతన సంవత్సరం

ఉప్పల్: కాల గర్భంలో 2017 సంవత్సరం గడిచిపోయింది. వీటికి తోడుగా 2018 ఏడాది ముగింట్లో నిలిచింది. ఈ సారైనా తమ ఆకాంక్షలు సంపూర్ణగా తీరుతాయా అని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. నూతన ఏడాదిని పురస్కరించుకుని పలువురు తమ అభిప్రాయాలను 'సాక్షి' తో పంచుకున్నారు.

భూ పరిరక్షణకు దోహదపడాలి..



ప్రస్తుతం గ్లోబలైజేషన్‌లో భాగంగా ప్రస్తుతం వాతావరణంలో సమూల మార్పులు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా చెట్లను నరికివేయడం, ప్లాస్టిక్ కవర్లను ఎక్కువగా వినియోగించి ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. ప్రతి ఒక్కరు భూమిని పరిరక్షించాలంటే తప్పనిసరిగా మొక్కలను నాటాలి. ప్లాస్టిక్ కవర్లను వాడకూడదు. జనపనార వంటి సంచులను వినియోగించుకోవాలి. ఈ సంవత్సరం అయినా ప్రతి ఒక్కరు పుట్టిన రోజు సందర్భంగా ఒక్క మొక్కను నాటాలి.

– రఘురాం, ఉప్పల్

విద్యారంగానికి పెద్ద పీట వేయాలి..



గతేడాదితో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో అనేక సమూల మార్పులు, విద్యారంగంలో తీసుకురావాలి. ప్రత్యేకంగా రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి దోహదపడాలి. పాలకవర్గాలు రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి. రానున్న రోజుల్లో విద్యారంగం భవిష్యత్‌ను రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఇతర దేశాలతో పోటీ పడేలా కృషి చేయాలి. ఉన్నత విద్యారంగానికి పెద్ద పీట వేయాలి.

– కె.ధర్మేంద్ర, ఉప్పల్

బంగారు తెలంగాణకు ప్రతీక నేటి యువత..



ఈ నూతన సంవత్సరంలో అయినా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ను ప్రకటించాలని యువత ఆశాభావంతో ఎదురుచూస్తుంది. గ్రూప్1, గ్రూప్ 2, డీఎస్సీ నోటిఫికేషన్‌ను సత్వరమే ప్రకటించాలి. రాష్ట్ర పురోగాభివృద్ధికి యువత భవిత అత్యంత కీలకం. బంగారు తెలంగాణ ఆకాంక్షకు ప్రత్యేకం నేటి నిరుద్యోగ యువత.

– టి.సత్యప్రసాద్, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు

మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి..



మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి. కేవలం ఇంటికే పరిమితం కాకుండా ప్రతి పనిలో దూసుకుపోవాలి. గతంలో మహిళలు అంటే వివక్ష, చిన్న చూపు ఉండేది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం షీ టీమ్స్ వంటివి ఏర్పాటు చేసి మహిళలకు రక్షణగా నిలబడుతేంది. మెట్రో రైల్‌ను మహిళలే నడపడం గర్వంగా ఉంది. మహిళల సాధికారిత కోసం బ్యాంకుల ద్వారా రుణాలను ఎక్కువ మందికి అందేలా కృషి చేస్తాం.

–అనూష, సహకార బ్యాంకు మేనేజర్, ఉప్పల్

పూసల కులస్థులకు రూ. 100 కోట్లు కేటాయించాలి

ఎస్‌రావునగర్: తెలంగాణలో సంచార జాతిగా ఉన్న పూసల కులస్థుల అభివృద్ధికి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్లు కేటాయించాలని తెలంగాణ పూసల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పగిడిపల్లి సురేందర్ కోరారు. సోమవారం కమలానగర్‌లోని ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, వెనుకబడిన తరగతుల శాఖ అదనపు సంచాలకులు కె.అలోక్‌కుమార్‌లకు ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. గత 70 ఏళ్లుగా విద్య, ఉద్యోగ, వృత్తిపరంగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న పూసల కులస్థులను ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పట్టెం సంపత్, గుంటిపల్లి సతీష్, అఖిల్, పూసల కిరణ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కుషాయిగూడ: మీర్‌పేట్, హెచ్‌బీకాలనీ పరిధిలోని కృష్ణానగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య కాలనీ ఉపాధ్యక్షుడు ముత్యం వెంకన్నగౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. కాలనీ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, దేవరాజ్, కృష్ణమూర్తి, టీఆర్ఎస్ నాయకులు శ్రావణ్‌కుమార్‌గౌడ్, వంజరి ప్రవీణ్, అనంతచారి, ప్రభావతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నల్లా రాధాకృష్ణకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

మల్లాపూర్: దళిత సంఘర్షణ సమితి (డీఎస్ఎస్) నేషనల్ కో ఆర్డినేటర్ నల్లా రాధాకృష్ణకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లభించింది. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తిరుపతి వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయనకు సినీ యాక్టర్ ప్రభాకర్ అవార్డును అందించారు. దళిత ఉద్యమ నేతగా, బహుజన సాహితీవేత్తగా, అంగన్‌వాడీ, ఆశావర్కర్ల, ఉద్యోగ సంఘాల మార్గ నిర్దేశకుడిగా రాధాకృష్ణ చేపడుతున్న కార్యక్రమాలకు గాను అవార్డుకు ఎంపిక చేశారు. టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టు రాంచందర్‌రావు, వే ఫౌండేషన్ చైర్మన్ పైడి అంకయ్య ఉన్నారు.



రాధాకృష్ణకు అవార్డు అందచేస్తున్న సినీ నటుడు ప్రభాకర్

సీఎంకు శుభాకాంక్షలు



కుషాయిగూడ: నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సోమవారం కాప్రాకు చెందిన టీఆర్ఎస్ రాష్ట్ర మైనారిటీ నాయకులు ఎం.కె. బద్రోద్దీన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు టీఆర్ఎస్ కాప్రా డివిజన్ మహిళ అధ్యక్షురాలు సరా మాధురి, నాయకులు ఎండీ. గౌస్, రఫీ, శౌకత్ కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు



కాప్రా: తెలంగాణ గవర్నర్ నరసింహన్ దంపతులకు సోమవారం కాప్రా ఈద్గా కమిటీ చైర్మన్ ఎం.కె.బద్రోద్దీన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసాం. ఈ కార్యక్రమంలో నాయకురాలు సారా మాధురి, గౌస్, రఫిక్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

నేడు మోడల్ మార్కెట్‌ను ప్రారంభించనున్న మంత్రి



మోడల్ మార్కెట్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జి. అంజయ్య, అధికారులు

కుషాయిగూడ: మీర్‌పేట్, హెచ్‌బీకాలనీ డివిజన్‌లో రూ: 50 లక్షల వ్యయంతో నిర్మించిన ఆధునాతన మోడల్ మార్కెట్‌ను మంగళవారం రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సోమవారం మోడల్ మార్కెట్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఏఈ తిరుమలయ్య, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, నాయకులు శ్రావణ్‌కుమార్‌గౌడ్, బోదాస్ రవి, రతన్ సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

కురుమల అభివృద్ధికి కృషి



కురుమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

మల్లాపూర్: మల్లాపూర్ కురుమ సాంఘిక సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్. ప్రభాకర్ అన్నారు. సోమవారం కురుమ సాంఘిక సంఘం అధ్యక్షులు బెల్లం బక్కయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. అనంతరం కురమ సంఘం 2018 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. సంఘం కమ్యూనిటీ హాలుకు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. బండ రాము, సీతాల వీరస్వామి, బొడ్డు మల్లేష్, బెల్లం రాజు, గుంటి శేరాలు, దొడ్డి నర్సింహా, వస్పరి శ్రీను, చంద్రయ్య ఉన్నారు.

హ్యాపీ న్యూ ఇయర్

మల్లాపూర్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలువురు నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఇతర నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


కోదండరాంతో జేఏసీ నాయకులు


హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో ..


ఎమ్మెల్యే ప్రభాకర్‌కు డైరీని అందచేస్తున్న గోపాల్‌గౌడ్


బండారి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న శాంతి సాయిజెన్ శేఖర్


నాయినికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ నేతలు


నాచారంలో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్

స్వామియే.. శరణమయ్యప్ప

ఏఎస్‌రావునగర్: డివిజన్‌లోని అశోక్ మనోజ్ నగర్ అయ్యప్ప శరణు ఘోషతో మారుమోగింది. కాప్రా తహసీల్దార్ కె.గౌతమ్‌కుమార్ నివాసంలో సోమవారం అయ్యప్ప పడిపూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పూజలో కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, పజ్జూరి పావనిరెడ్డి, గొల్లూరి అంజయ్య, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు బండారి నీలంరెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, మురళి పంతులు, కరిపె ప్రవీణ వంజరి, పజ్జూరి మణిపాల్‌రెడ్డి, సీతారాంరెడ్డి, ఎంకె.బ్రదోద్దీన్, కాసం వెంకటహరి రేగళ్ల సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

మల్లాపూర్: మద్యానికి బానిస కావడంతో పాటు కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. మల్లాపూర్ బీరప్పగడ్డకు చెందిన ఇండ్ల కొండయ్య (25), కొండమ్మ భార్యాభర్తలు. కొండయ్య వృతిరీత్యా మేస్త్రి. కొండయ్య నిత్యం మద్యం తాగడంతో కుటుంబంలో తరచుగా కలహాలు జరిగేవి. ఈ క్రమంలో డిసెంబర్ 28న భార్య కొండయ్యను మందలించి పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన కొండయ్య ఆదివారం రాత్రి ఇంట్లో రాడ్డుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

దేవాలయ అభివృద్ధికి కృషి

మల్లాపూర్: మల్లాపూర్ నాగలక్ష్మీనగర్‌లోని నంది శివాలయం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం శివాలయంలో అభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మధుసూదన్‌రావు, పీఆర్.నాగరాజు, శ్రీహరి గౌడ్, పాండుగౌడ్, శ్రీనివాస్, కృష్ణ, మహేందర్‌గౌడ్ ఉన్నారు.


శివాలింగానికి అభిషేకం నిర్వహిస్తున్న కార్పొరేటర్

స్విమ్మింగ్‌లో పోటీల్లో సత్తా చాటిన 'షార్క్స్'

మాసబ్‌ట్యాంక్: స్విమ్మింగ్ పోటీల్లో షార్క్స్ ప్రో ఇండియాకు పతకాల పంట పండింది. ఏకంగా 48 పతకాలతో విజయ కేతనం ఎగురవేసింది. కరీంనగర్‌లో జరిగిన 3వ దక్షిణ జోన్ శీతాకాల తెలంగాణ స్విమ్మింగ్ పోటీల్లో షార్క్స్ ప్రో ఇండియా జట్టుకు చెందిన బాల బాలికలు ఉత్తమ ప్రదర్శనతో పతకాలు దక్కించుకున్నారు. గ్రూప్ 4లో రాశ్రీ లాస్య ఆరు బంగారు పతకాలు, కాంస్యం 1, ప్రీతి సుజాన్ బంగారం 3, ఎస్ హర్షిత్ బంగారం 2, వెండి 2, అభినవ్ బంగారం 2, వెండి 1, గ్రూప్ 3లో దుర్గేష్ వెండి 2, రాజ లక్ష్మి బంగారం 2, వెండి 1, కాంస్యం 1, కశ్యప్ బంగారం 2, వెండి 1, కాంస్యం 3, ధృవ్ బంగరం 4, వెండి 1, సరయు బంగరం 1 పతకాలు రాగా గ్రూప్ 2, గ్రూప్ 5లో దిపక్‌కు బంగారం 1, వెండి 3, విశ్వాస్ బంగారం 4, వెండి 1, కాంస్యం 1, సామ్యూల్‌కు వెంది 1, ప్రథమ్‌కు కాంస్యం 1, దిత్యకు కాంస్యం పథకాలతో మొత్త 48 మెడల్స్‌ను షార్క్ఇండియా బాల బాలికలకు దక్కాయి.

21 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

కుషాయిగూడ: డిసెంబర్ 21 న పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 21 మందిపై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఈసీఐఎల్ చౌరస్తా, ఘట్‌కేసర్ ఓఆర్‌ఆర్ వద్ద డ్రైవ్‌లు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 21 మందిని అరెస్టు చేసి వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. 9 కార్లు, 12 ద్విచక్రవాహనాలు ఉన్నాయి. స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్సైలు అనంతరాములు, కిషన్ పాల్గొన్నారు.


డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న కుషాయిగూడ పోలీసులు

ముగిసిన అంతర్జాతీయ సదస్సు



ఉస్మానియా యూనివర్సిటీ: ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజులు జరిగిన అంతర్జాతీయ సదస్సు సోమ వారంతో ముగిసింది. ఇంజినీరింగ్ కళాశాలలోని ఈ–క్లాస్ రూం లో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్స్ ఇన్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ అనే అంశంపై జరిగిన సదస్సులో అనేక అంశాలను చర్చించారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన సదస్సు కు విశేష స్పందన లభించిందని, వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి ప్రతినిధులు హాజరై 103 పరిశోధన పత్రాలను ప్రవేశపెట్టినట్లు రూపేష్ కుమార్ వివరించారు.

జర్నలిస్టు రాజసూర్య మృతి



హైదరాబాద్: సీనియర్ జర్నలిస్టు గండూరి రాజసూర్య (55) ఆదివారం హబ్సిగూడలో మృతిచెందారు. వార్త, సూర్య, ఆంధ్రజ్యోతి దినపత్రికల్లో సుమారు 15 సంవత్సరాలుగా ఉప సంపాదకుడిగా పనిచేసిన ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన తండ్రి దివంగత జి.కృష్ణ, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ పాత్రికేయుడు. రాజసూర్యకు భార్య, కుమారుడు ఉన్నారు. రాజసూర్య మృతి పట్ల పలువురు జర్నలిస్టులు, సాక్షి హైదరాబాద్ సిటీ బ్యూరో ఇన్‌చార్జి, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్. విజయ్‌కుమార్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

దాడితో బద్రిబార్‌కు ఎటువంటి సంబంధం లేదు


మాట్లాడుతున్న షాపు యాజమానులు

ఏఎస్‌రావునగర్: జమ్మిగడ్డ జీజేఆర్ కాలనీలోని బద్రిబార్ యాజమాన్యానికి యువకుడిపై జరిగిన దాడికి ఎలాంటి సంబంధం లేదని బద్రిబార్ యాజమానులు పాండాల శివకుమార్‌గౌడ్, గూడురు మహేష్‌గౌడ్, శివశంకర్ స్పష్టం చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. డిసెంబర్ 28న బార్‌లో దాడి జరగడంతో పోలీసులు సీసీ పుటేజీని పరిశీలించి దాడి చేసిన వారిని అరెస్టు చేశారని, వారికి బార్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. 20 ఏళ్లుగా వివిధ ప్రాంతాల్లో వ్యాపారాలు చేస్తున్నామని, తమకు ఎవరితో ఎలాంటి గొడవలు లేవని అన్నారు.

జన్మదిన వేడుకలు



హబ్సిగూడ: టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కాంతాల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. రెడ్డి సంఘం నాయకులు కొట్టం శ్రీనివాస్‌రెడ్డి, మేకల మధుసూదన్‌రెడ్డి, కేఎన్.చారి, వేముల వెంకట్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

భాగ్యలక్ష్మి దేవాలయంలో..



మల్లాపూర్‌కు చెందిన గురుస్వామి శ్రీకాంత్‌రెడ్డి, శశాంక్‌రెడ్డిలు సోమవారం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. *(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)*

బాలపరమేశ్ ఫంక్షన్ హాల్‌లో..



బోడుప్పల్‌లోని బాలపరమేశ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకలు దైవమార్గం చర్చి పాస్టర్ ఏఎంకే ప్రసాద్ ప్రార్థనలు చేశారు. ఆదర్శ క్రైస్తవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుర్కు రత్నం, పాస్టర్లు సామేల్, అమృతరాజు, మోజెస్, వినయ్ నర్సయ్య, చంద్రశేఖర్, రేణుక, మరియమ్మ పాల్గొన్నారు. *(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)*

న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్



చక్రిపురంలోని శ్రీరాం బేకరీలో సోమవారం న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించారు. బేకరీ యజమాని విజయ్‌కుమార్‌రెడ్డి, కాలనీ వాసులు, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో యాది రెడ్డి, బుచ్చిరెడ్డి, ఆకుల ఆంజనేయులు పాల్గొన్నారు.
– విజయ్‌కుమార్‌రెడ్డి, చక్రిపురం, *(చర్లపల్లి వాట్సప్ గ్రూప్)*



రామంతాపూర్ ఇందిరానగర్‌లోని ప్రతిభ పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కరస్పాండెంట్ గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు. *(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)*

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



బీజేపీ చర్లపల్లి డివిజన్‌కు చెందిన నాయకులు సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌ను ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొమ్ము నర్సింగరావు, గణేష్ ముదిరాజ్, నాదం, లక్ష్మణ్‌గౌడ్, వెంకులు ఉన్నారు. – కొమ్ము నర్సింగరావు *(చర్లపల్లి డివిజన్ వాట్సప్ గ్రూప్)*



కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డికి రామంతాపూర్ కాంగ్రెస్ నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్‌యాదవ్, నరేష్, జహంగీర్, బాలరాజు ఉన్నారు. *(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)*

ఘనంగా అయ్యప్ప పడిపూజ



రామంతాపూర్ రాంశంకర్‌లో సోమవారం భరత అయ్యప్ప స్వామి నిర్వహించిన పడిపూజలో 23వ సారి మాలధారణ చేసుకున్న శ్రీనివాస్ యాదవ్ గురుస్వామిని ఘనంగా సన్మానించారు. *(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)*

బోదాసు నరేష్ జన్మదిన వేడుకలు



అశోక్‌నగర్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు బోదాసు నరేష్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కటార్ల భాస్కర్, సాయిజెన్ శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, పేపర్ శ్రీను, అంజి, రాజేష్, సత్తిరెడ్డి, సద్దాం తదితరులు ఉన్నారు. *(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)*



మల్లాపూర్ ఏజీ చర్చి పాస్టర్ రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో మాజీ కార్పొరేటర్ నెమలి సురేష్ హాజరై కేక్ కట్ చేశారు. శ్రీదేవి, ప్రసాద్‌రావు, నాగేశ్వర్ రావు, వీవీ.రావు, ప్రభుదాస్, రాజారత్నం, నవీన్‌కుమార్, నర్సింహారెడ్డి ఉన్నారు. *(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)*

బస్టాప్‌లో బెంచీలు ఏర్పాటు...



లయన్స్ గవర్నర్ వైఎం. దర్స్ జన్మదిన సందర్భంగా బస్టాప్‌లో కూర్చోవడానికి రెండు బెంచీలను సోమవారం ఎన్ఎఫ్‌సీ బ్రిడ్జి బస్టాప్ వద్ద ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సఫిల్‌గూడ లయన్స్ క్లబ్ గవర్నర్ మురళీధర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, వంశీధర్, కృష్ణారెడ్డి, నాగన్న తదితరులు పాల్గొన్నారు. *(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)*



చెంగిచర్లలోని విద్యాజ్యోతి ఈ టెక్నో స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నీలిమా పాల్గొన్నారు. *(బోడుప్పల్ మున్సిపల్ వాట్సప్ గ్రూప్)*

ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



రామంతాపూర్ నెహ్రూనగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గణేష్‌గుప్తా, రమేష్, సంబు కృష్ణయ్య, సత్యనారాయణ, భిక్షపతి, హరిబాబు, పాండు, నాగేష్, యాదయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. *(రామంతాపూర్ వాట్సప్ గ్రూప్)*

శుభాకాంక్షలు



కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, బీఏ నవీన్‌గౌడ్, ఇంద్రయ్య, శేఖర్, మల్లేష్, లితిన్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు. *(కాప్రా వాట్సప్ గ్రూప్)*

ఎంబీసీ చైర్మన్‌కు సీఈఓ శుభాకాంక్షలు



తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్‌కు తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ సీఈఓ ఆలోక్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కమలానగర్‌లో తాడూరి నివాసంలో పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. *(ఏఎస్‌రావునగర్ వాట్సప్ గ్రూప్)*

జన్మదిన వేడుకలు



అశోక్‌నగర్‌కు చెందిన గోకరణ్ పాండే 76వ జన్మదిన వేడుకలను అశోక్‌నగర్ శ్రీసీతారామాంజనేయ దేవస్థానంలో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.
– వనమాల వేణు *(మల్లాపూర్ వాట్సప్ గ్రూప్)*